తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

28 ఫిబ్రవరి 2025

సంపుటి : 246

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa


Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




# తెలంగాణ రైజింగ్‌ను ఎవరు ఆపలేరు

## ఉద్యోగాల కల్పనలో మనమే నెంబర్ - 1

- దావోస్ పర్యటనల వల్ల భారీగా పెట్టుబడులు
- వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ
- దేశ విదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు సాధించాం
- హెచ్‌సిఎల్ టెక్ క్యాంపస్ ప్రారంభించిన సీఎం రేవంత్



**హైదరాబాద్,తరంగాలు**

దేశంలోనే తెలంగాణ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరని, 2025వ సంవత్సరంలోనే దేశ విదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు సాధించామని, తెలంగాణ వన ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చే ప్రయత్నం చేస్తున్నామని రేవంత్ ధీమా వ్యక్తం చేశారు. ఇవి, బయోటెక్ సహా తదితర రంగాల్లో హైదరాబాద్ అగ్రగామిగా ఉందని ప్రశంసించారు.మాదాపూర్‌లో హెచ్‌సిఎల్ టెక్ నూతన -మిగతా 2 లో



## ఐక్యత కోసం జరిగిన మహా యజ్ఞం

- కుంభమేళాతో ప్రపంచమే ఆశ్చర్య పోయింది
- ఎవరికైనా అసౌకర్యం కలిగితే క్షమించండి
- కుంభమేలా ముగింపుపై మోడీ వెల్లడి

**న్యూఢిల్లీ, తరంగాలు**

ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక 'మహాకుంభమేళా' ఘనంగా ముగిసింది. 45 రోజుల పాటు సాగిన ఈ కుంభమేళా విశేషాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన బ్లాగ్‌లో రాశారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం -మిగతా 2లో



## మెట్రోను అడ్డుకున్నట్లు రుజువు చేస్తారా

- కేంద్రాన్ని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారా
- సీఎం రేవంత్ స్థాయిని మరిచి విమర్శలు
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ,తరంగాలు**

ఎవరిని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారు...ఎవరిని మీరు విమర్శిస్తున్నారని సిఎం రేవంత్ రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. మెట్రో రెండోదశను అడ్డుకున్నట్లు రుజువులు చూపాలని సవాల్ చేశారు. విస్తరణకు పైసా -మిగతా 2 లో



## తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలు

- మే 7 నుంచి 31 వరకు గ్రాండ్ ఫినాలె
- వరల్డ్ ఫెస్టివల్‌లో 120కి పైగా పాల్గొననున్న దేశాలు

**హైదరాబాద్,తరంగాలు**

మిస్ వరల్డ్ పోటీలు అంటే ప్రపంచంలోనే ఓ అరుదైన, అద్వితీయమైన వేడుక. వివిధ దేశాల నుంచి సుందరీమణులు పాల్గొనే ఈ వేడుకలకు ఈసారి తెలంగాణలోని హైదరాబాద్ వేదిక -మిగతా 2 లో

## ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో కాంగ్రెస్

- ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో ప్రభుత్వం
- నీటిని తరలించుకుపోతున్నా పట్టించుకోని వైనం
- సొరంగం పనుల్లో కానరాని పురోగతి
- ఆందోళనకు దిగిన బీఆర్ఎస్..అడ్డుకున్న పోలీసులు
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు



**నాగర్‌కర్నూలు,తరంగాలు**

ఉన్న ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లోకి వెళ్లేందుకు తమకు అనుమతి ఇవ్వలేదన్నారు. 'సహాయక చర్యలకు ఇబ్బంది అవుతుందని ఇన్ని రోజులు రాలేదు. ఆరు రోజులు గడిచినా చిక్కుకుపోయిన వారి ఆచూకీపై ఇప్పటికీ స్పష్టత లేదని అన్నారు. వారి కుటుంబాలు ఆందోళన చెందుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఎస్ఎల్‌బీసీ కోసం ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.3,300 కోట్లు ఖర్చు పెడితే.. భారాస ప్రభుత్వం రూ.3,900 కోట్లు ఖర్చు చేసింది. ఏపీ ప్రభుత్వం అక్రమంగా కృష్ణా జలాలు తరలించుకుపోతోంది. -మిగతా 2 లో




## తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

- 3న ఓట్ల లెక్కింపు.. ఫలితాల ప్రకటన

**హైదరాబాద్,తరంగాలు**

తెలుగు రాష్ట్రాల్లో ఆరు ఎమ్మెల్సీ స్థానాలకు గురువారం జరిగిన పోలింగ్ పక్రియ ముగిసింది. ఆంధ్రప్రదేశ్ లో 3, తెలంగాణలో 3 ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ జరిగింది. అయితే, సాయంత్రం 4 గంటల వరకు క్యూ లైన్లలో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. ఏపీలో 2 గ్రాడ్యుయేట్, ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరిగాయి. ఉమ్మడి ఉభయ గోదావరి -మిగతా 2 లో



## ఎస్ఎల్‌బీసీ వద్ద ఇంకా వీడని ఉత్కంఠ

వేగంగా కొనసాగుతున్న బురద తొలగింపు చర్యలు

**మహబూబ్‌నగర్,తరంగాలు**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో పేరుకుపోయిన బురదను తొలగించే ప్రక్రియ షురూ అయింది. గురువారం నాడు సహాయక చర్యల్లో భాగంగా ఒక వైపు డీ వాటరింగ్ చేస్తూ, మరో వైపు బురదను లోకో ట్రైన్ ద్వారా బయటికి తీసుకువస్తున్నారు. టీబిఎం మిషన్ సమీపంలో పడి ఉన్న సామాగ్రిని కూడా తరలిస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తి అయితే తప్ప సహాయక -మిగతా 2 లో

## రెండు మూడు నెలల్లో టన్నెల్ పనులు పునఃప్రారంభం

- సహాయక చర్యల పూర్తికి యుద్ధప్రాతిపదికన చర్యలు
- జగన్‌తో అంటకాగి నీటి సౌర్యానికి సహకరించిన బీఆర్ఎస్
- మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడి




**హైదరాబాద్,తరంగాలు**

రెండు, మూడు నెలల్లో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు పునః ప్రారంభిస్తా మని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.రెండు మూడు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేస్తామని అన్నారు.. పదేళ్లపాటు బీఆర్ఎస్ అధికారంలో ఉందని.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ అనుమతుల గురించి మాట్లాడుతున్నారని చెప్పారు. అప్పుడు మాట్లాడని నేతలు ఇప్పుడు -మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL/2022/83463

# తెలంగాణ రైజింగ్‌ను ఎవరు ఆపలేరు

(మొదటి తరువాయి)

క్యాంపస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రసంగించారు. నూతన హెచ్‌సిఎల్ క్యాంపస్ ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. హైదరాబాద్ దేశంలోనే అత్యంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా మారిందని కొనియాడారు. దేశంలోనే తెలంగాణ, హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం ఏడాదిలోనే దేశవిదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఉద్యోగ కల్పనలో నంబర్‌వన్‌గా నిలిచామని చెప్పారు. ఈ విషయాన్ని గర్వంగా చెబుతున్నానన్నారు. 'తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తానని నేను చెప్పినప్పుడు అది సాధ్యం కాదని కొందరన్నారు. రెండుసార్లు దావోస్ పర్యటనల్లో రూ.41,000 కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల ఎంవోయూలపై సంతకాలు చేసుకున్న తరువాత ఇప్పుడు అది సాధ్యమని నమ్ముతున్నారు. తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు. మా పోటీ ముంబయి, దిల్లీ, బెంగళూరు, చెన్నైతో కాదని నేను చెప్పినప్పుడు.. కొంతమంది అది పెద్ద కలనే అవుతుందన్నారు. ఈవీ అడాప్షన్‌లో హైదరాబాద్‌ను నంబర్ వన్‌గా చేశాక.. రాష్ట్రాన్ని డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, స్కిల్స్, మ్యానుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్ హబ్‌గా మారుస్తున్నాం. ఇప్పుడు హైదరాబాద్ రైజింగ్ ఆగదు అని ప్రజలు అంటున్నారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్ కంపెనీల్లో ఒకటైన ఆమ్జెన్‌ను ఇటీవలే ప్రారంభించాం. ప్రపంచంలోని అత్యుత్తమ సమావేశాల్లో ఒకటైన బయో ఆసియా సదస్సును నిర్వహించాం. గ్లోబల్ కంపెనీగా హెచ్‌సీఎల్ టెక్ దేశానికి గర్వకారణంగా నిలిచింది. ఇది 2.2 లక్షల మందికిపైగా ఉద్యోగులతో 60 దేశాల్లో ఆపరేట్ చేస్తోంది. డిజిటల్, ఇంజినీరింగ్, క్లౌడ్, ఏఐ రంగాల్లో వరల్డ్ క్లాస్ ఆఫరింగ్స్ క్రియేట్ చేస్తున్నారు. 2007లో హైదరాబాద్‌కు వచ్చినప్పటి నుంచి హెచ్‌సీఎల్ అంచలంచెలుగా పెద్ద స్థాయికి ఎదిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు, సెక్రటరీ జయేశ్ రంజన్ పాల్గొన్నారు.

# తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలు

(మొదటి తరువాయి)

కానుంది. ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూసే ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యమివ్వడం అనే మాట వింటుంటేనే హైదరాబాద్ జోష్ పెంచుతుంది. ఒక్కసారి ప్రపంచం దేశాలన్ని హైదాబాద్ వైపు చూపుతిప్పుకునే ఆ రోజు అతి చేరువలోనే ఉంది. ఈ ఏడాది ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్‌లో చెయ్యాలని నిర్వాహకులు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. దీంతో 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్నది. చారిత్రక, వారసత్వ సంపదను ప్రపంచానికి చాటడానికి తెలంగాణకు ఇదొక గొప్ప అవకాశం కానుంది. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటేందుకు అరుదైన ఘట్టం కానుంది. ఈ ఏడాది అందాల పోటీలకు అనువైన ప్రదేశంగా తెలంగాణను ఎంచుకోవడం, అందులోనూ హైదరాబాద్ వంటి మహానగరం ఈ వేడుకులకు సిద్ధమవ్వడం ఈ ప్రభుత్వంలో జరిగే ఓ అద్వితీయం వేడుకగా చెప్పవచ్చు. ఈ ఏడాది మేనెలలో నాలుగు వారాల పాటు జరిగే ఈ పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలతోపాటు గ్రాండ్ ఫినాలేను సైతం హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ ఫెస్టివల్‌లో 120కి పైగా దేశాలు పాల్గొంటాయి. బ్యూటీ విత్ ఎ పర్పస్ అనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ మిస్ వరల్డ్ అందాల పోటీల్లో పాల్గొనే దేశ విదేశాల ప్రతినిధులకు తెలంగాణ స్వాగతం పలకబోతుంది. మే 7 నుంచి ఈ అందాల పోటీలు ప్రారంభం కానున్నాయి. మే 31న గ్రాండ్ ఫినాలే ఉంటుంది. ప్రస్తుత మిస్ వరల్డ్ తర్వాత అందాల సుందరి కిరీటాన్ని ఎవరు ధరిస్తారో గ్రాండ్ ఫినాలే రోజు తేలనుంది. గతంలో న్యూఢిల్లీ, ముంబైలో ప్రపంచ సుందరి పోటీలు నిర్వహించారు. 71వ ఎడిషన్ ముంబైలోనే జరిగింది. ప్రపంచంలోనే అత్యుత్తమ మౌలిక సదుపాయాలున్న హైదరాబాద్ ఇప్పటికే పలు అంతర్జాతీయ వేడుకలకు వేదికైంది. ఐటీ, ఫార్మాసూటికల్, రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో దూసుకెళ్తున్న తెలంగాణకు ఈ అవకాశం దక్కడం నిజంగా గర్వించదగ్గ విషయమే. తెలంగాణను పర్యాటకంగా ప్రపంచ పటంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం చేసినట్లు సమాచారం. తెలంగాణ జరూర్ ఆనా నినాదంతో టూరిజం శాఖ దేశ విదేశీ పర్యాటకులను ఇప్పటికే ఆహ్వానాలు పంపుతోంది. గొప్ప చేనేత వారసత్వం, అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు, అరుదైన వంటకాలు, విభిన్నమైన కళా వారతస్వమున్న తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలను స్వాగతిస్తున్నామని.. మిస్ వరల్డ్ లిమిటెడ్ చైర్మెన్, సీఈఓ జూలియా మోర్లీ, తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ తాజాగా ఓ అధికారిక ప్రకటన విడుదల చేసారు. మిస్ ఇండియా పోటీలు అంటేనే సుందరీమణుల అలరిస్తారు. అందులోనూ మిస్ వరల్డ్ పోటీలు అంటే ఇంక మాటల్లో చెప్పక్కర్లేదు. ఎంత ఆహ్లాదంగా ఉంటుంతో, అంతే స్థాయిలో వివిధ దేశాల యువతుల మధ్య గట్టిపోటీ కూడా సర్వసాధారణం. ఈ పోటీల వేదికగా హైదరాబాద్ బ్రాండ్ వాల్యూని మరింత పెంచడంతోపాటు, ప్రపందేశాల ప్రతినిధులను ఆకట్టుకునేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసింది తెలంగాణ ప్రభుత్వం.

# మెట్రోను అడ్డుకున్నట్లు రుజువు చేస్తారా

(మొదటి తరువాయి)

లేకున్నా పనులు ఎలా చేపడతారని కూడా ఎదురు ప్రశ్నించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన విమర్శలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఘాటుగా స్పందించారు. తాను ఏదైనా ప్రాజెక్టును అడ్డుకున్నట్లు నిరూపించాలని సవాల్ విసిరారు. హైదరాబాద్ మెట్రో రెండోదశ ప్రాజెక్టును కేంద్ర క్యాబినెట్ వద్దకు వెళ్లకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. సీఎంగా ఉన్న వ్యక్తి అవగాహనా రాహిత్యంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి తెలంగాణకి సీఎం కావడం రాష్ట్ర ప్రజల దురదృష్టం. కేంద్ర ప్రభుత్వానికి ఒక విధానం ఉంటుంది.. దానికి అనుగుణంగానే వ్యవహరిస్తారు. రేవంత్ బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ దుందుడుకుగా వ్యవహరిస్తున్నారు. కేంద్రం నుంచి డబ్బులు తెచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని ఎన్నికల్లో చెప్పారా?' అని కిషన్‌రెడ్డి నిలదీశారు. తెలంగాణకు సిఎం రేవంతా లేక తానా అని ప్రశ్నించారు. ప్రధాని మోడీ నాయకత్వంలో మైనింగ్‌లో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. గనుల శాఖలో నూతన పాలసీ తీసుకొచ్చామని.. 12 ఖనిజాల రాయల్టీని పెంచామని తెలిపారు. ఈ ఏడాది జీఎస్ఐ 448 ప్రాజెక్టుల్లో గనుల అన్వేషణ చేపట్టిందని పేర్కొన్నారు. గనుల అన్వేషణలో ప్రైవేట్ రంగాన్ని కూడా భాగస్వామ్యం చేస్తున్నామని.. ఇందులో భాగంగానే ఈ ఏడాది 12 ప్రైవేట్ కంపెనీలు గనుల అన్వేషణలో భాగస్వామ్యం అయ్యాయని తెలిపారు. ఆఫ్ షోర్ ఏరియాలో ఖనిజాల ఉత్పత్తిని పెంచుతున్నామన్నారు. పలు ఆఫ్ షోర్ మినరల్స్ గుర్తించి వేలం వేయబోతున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 103 బ్లాకుల గనులను వేలం వేశాయని.. ఈ వేలం ప్రక్రియలో 14 రాష్ట్రాలు భాగస్వామ్యం అయ్యాయని తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్??పై దృష్టి పెట్టామని పేర్కొన్నారు. మెట్రో రెండోదశ ప్రాజెక్టును కేంద్ర క్యాబినెట్ వద్దకు వెళ్లకుండా కిషన్‌రెడ్డే అడ్డుకున్నారు. తన మిత్రుడు కేసీఆర్ పదేళ్లలో చేయని పని ఇప్పుడు చేస్తే రేవంత్‌రెడ్డికి పేరొస్తుందనే అలా చేశారని రేవంత్ ఆరోపించారు. నాకు రాష్ట్ర ప్రయోజనాల కంటే పేరు ముఖ్యం కాదు. కావాలంటే అనుమతులు, నిధులు తెప్పించి ఆ పేరును కిషన్‌రెడ్డినే తెచ్చుకోమనండి. నేను కూడా ఆయన పేరే ఊరూరా ప్రచారం చేస్తా. సన్మానం చేసి గండపెండేరం తొడుగుతా. తెలంగాణ అభివృద్ధికి అవసరమైన 5 ప్రాజెక్టులకు సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి విన్నవించాం. వాటికి అనుమతులు, నిధులు తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లదే. లేకపోతే వారిద్దరూ గుజరాత్‌కో.. ఇంకో రాష్ట్రానికో వెళ్లిపోవాలి. తెలంగాణలో వారికి తిండి దండగ' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దీనికి కిషన్ రెడ్డి ఘాటుగా బదులిచ్చారు.

# తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

(మొదటి తరువాయి)

జిల్లాలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ సమయం ముగిసే నాటికి పశ్చిమ గోదావరి జిల్లాలో 65.43 శాతం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. దీంతో పాటు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విశాఖపట్నం జిల్లాలో 87.30 శాతం పోలింగ్ నమోదు అయింది. ఎన్‌టీఆర్ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ముగిసే సమయానికి 61.99 శాతం నమోదు అయింది. మరోవైపు, తెలంగాణలోని మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ముగిసింది. ఉమ్మడి కరీంనగర్- మెదక్-నిజామాబాద్- ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి 40.61 శాతం, ఇవే జిల్లాల్లో జరుగుతున్న టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 63.49 శాతం పోలింగ్ నమోదు కాగా, వరంగల్- నల్లగొండ- ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 76.35 శాతం పోలింగ్ నమోదు అయినట్లు తెలిపారు. కాగా, వచ్చే నెల 3వ తేదీన తుది ఫలితాలను ఎన్నికల కమిషన్ వెల్లడించనుంది.

# ఎస్‌ఎల్‌బీసీ వద్ద ఇంకా వీడని ఉత్కంఠ

(మొదటి తరువాయి)

చర్యలు చేపట్టే అవకాశం లేదని ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. బురద తొలగించే పనులను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్‌లు పర్యవేక్షిస్తున్నారు. సొరంగం నుంచి పెద్ద ఎత్తున బురద బయటకు తీస్తున్నారు. లోకో ట్రైన్ వెళ్లి రావడానికి గంట సమయం పడుతుంది. పెద్ద ఎత్తున కూలీలను ఉపయోగించి.. లోపల హిట్యాచి ద్వారా బురదను బయటికి తకలిస్తున్నారు. భారీ యంత్రం సహాయంతో వీటిని తీసి టిప్పర్‌లలో తరలిస్తున్నారు. ఈరోజు మొత్తం ఇదే కార్యక్రమం సాగుతుందని.. బురద తీసాక పరిస్థితిని అంచనా వేసి లోపల చిక్కుకున్న వారిని బయటకు తీసుకురావడం ఎలా అనేదానిపై ఒక ప్రణాళిక సిద్ధం చేస్తామని చెబుతున్నారు. ఒక వైపు బురద తొలగిస్తూనే మరో వైపు టీబీఎం మిషన్‌ను చిన్న చిన్న బాగాలుగా కట్ చేస్తున్నారు. ఈ భాగాలను కూడా వేరుచేసి బయటకు తీస్తున్నారు. ముందుగా రెండుకిలోమీటర్ల వద్ద బురదను క్లియర్ చేస్తున్నారు.

# ఐక్యత కోసం జరిగిన మహా యజ్ఞం

(మొదటి తరువాయి)

అంత సులువు కాదన్నారు. ఏర్పాట్ల విషయంలో భక్తులెవరైనా అసౌకర్యానికి గురైతే గనుక అందుకు క్షమించాలని కోరారు. 'ఐక్యత కోసం జరిగిన మహాయజ్ఞం దిగ్విజయంగా ముగిసింది. భారతీయ ఐక్యతకు కుంభమేళా నిదర్శనంగా నిలిచింది. అంచనాలను మించి వివిధ ప్రాంతాల నుంచి కోట్లాది మంది భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. భారత్ కొత్త శక్తితో ముందుకుసాగుతోందని, నవ భారత్‌ను నిర్మించే కొత్త శకం వచ్చిందని చెప్పేందుకు ఇదే నిదర్శనం అని అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని దేనితోనూ పోల్చలేం. త్రివేణి సంగమం నదీ తీరానికి అన్ని కోట్ల మంది ఎలా వచ్చారా? అని యావత్ ప్రపంచం ఆశ్చర్యపోతోంది. ఈ భక్తులెవరికీ అధికారిక ఆహ్వానాలు పంపలేదు. అయినా పవిత్ర సంగమంలో పుణ్యస్నానాల కోసం వారంతా తరలివచ్చారు. నదిలో స్నానమాచరించిన తర్వాత వారి ముఖాల్లో కన్పించిన సంతోషం, సంతృప్తి నేనెప్పటికీ మర్చిపోలేను. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు చాలామంది వ్యయప్రయాసలకోర్చి కుంభమేళాకు రావడం ఆనందంగా ఉందని మోదీ రాసుకొచ్చారు. ఈసందర్భంగా మహాకుంభమేళాను విజయవంతం చేసిన యూపీ ప్రభుత్వం, సహకరించిన ప్రయాగ్‌రాజ్ ప్రజలు, భక్తులకు మోదీ ధన్యవాదాలు తెలిపారు. 'ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహించడం అనేది అంత సులువు కాదని తెలుసు. మా పూజల్లో ఏదైనా లోపం ఉంటే క్షమించాలని ఆ గంగా, యమునా, సరస్వతి మాతలను ప్రార్థిస్తున్నా. భగవంతుని స్వరూపాలుగా భావించే భక్తులకు సేవ చేయడంలో ఏదైనా లోపం ఉంటే అందుకు ప్రజలు కూడా క్షమించాలని కోరుతున్నా' అని మోదీ రాసుకొచ్చారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు సాగిన మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భక్తులు పోటెత్తారు. సామాన్య పౌరులతో పాటు పలువురు రాజకీయ, సినీ రంగాలకు చెందిన ప్రముఖులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఫిబ్రవరి 10, ప్రధాని మోదీ ఫిబ్రవరి 5న కుంభమేళాను సందర్శించి పుణ్యస్నానం చేశారు.

# ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో కాంగ్రెస్

(మొదటి తరువాయి)

మన నీటిని ఏపీ తరలించుకుపోతుంటే ప్రభుత్వం ఆపటం లేదన్నారు. రాష్ట్ర ప్రాజెక్టులను కేంద్ర బోర్డుకు అప్పగించేందుకు ఆనాడు భారాస ప్రభుత్వం అంగీకరించ లేదన్నారు. గోదావరిపై ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తుంటే కాంగ్రెస్ సర్కారు నోరెత్తటం లేదు. కృష్ణా జలాలపై మేం నిలదీసిన తర్వాత కేఆర్‌ఎంబీ వద్దకు వెళ్లి ఫిర్యాదు చేశారు. రాష్ట్ర హక్కులను కాపాడటంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇదిలావుంటే బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున మందీమార్బలంతో టన్నెల్ వద్దకు రావడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అయితే ఆరు రోజుల తర్వాత తీసింది కేవలం ట్టటెడు మట్టి మాత్రమేనని హరీష్ రావు అన్నారు. 8 మంది ప్రాణాలు కాపాడటం పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనా.. అన్నారు. కాంగ్రెస్ సర్కార్ అవినీతి, నిర్లక్ష్యంతో 15 నెలల్లోనే 4 ప్రాజెక్టులు కూలిపోయినయ్. ప్రమాద ఘటనలో చిక్కుకున్న 8 మంది కార్మికుల ప్రాణాలు కాపాడే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఆరు రోజులైనా ఇప్పటి వరకు సరైన డైరెక్షన్ లేదు. మంత్రులు పొద్దున వస్తున్నారు.. సాయంత్రం పోతున్నారు.. ఎస్- ఎల్‌బీసీ టన్నెల్ ఏమైనా టూరిస్ట్ ప్లేసా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇక ఉన్న ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఏపీ ప్రభుత్వం అక్రమంగా కృష్ణా జలాలు తరలించుకుపోతోంది. మన నీటిని ఏపీ తరలించుకుపోతుంటే ఈ ప్రభుత్వం ఆపడం లేదు.రాష్ట్ర హక్కులను కాపాడటంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఆయన వెంట మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి, శ్రీనివాసగౌడ్, నిరంజన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# రెండు మూడు నెలల్లో టన్నెల్ పనులు పునఃప్రారంభం

(మొదటి తరువాయి)

మాట్లాడటం విడ్డూరంగా ఎందని విమర్శించారు. మాజీ మంత్రి హరీష్‌రావు మాటలు పూర్తి అబద్దాలు, గొబెల్స్ ప్రచారమేనని విమర్శించారు. ఎస్ఎల్బీసీ ద్వారా 30 టీఎంసీలు గ్రావిటీ ద్వారా వస్తుంటే బీఆర్ఎస్ నేతలె పనులు వదిలిపెట్టి వెళ్లారని చెప్పారు. వాళ్లు సరైన పని చేసి ఉంటే తెలంగాణలో 30 టీఎంసీలు నీళ్లు వచ్చి మూడు నాలుగు లక్షల ఎకరాల నల్గొండ భూములు సాగులోకి వచ్చేవని అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాదాన్ని అందరికీ చూడటానికి అనుమతిస్తున్నామని చెప్పారు. వారి హయాంలో ఎన్ని ప్రమాదాలు జరిగినా ప్రతిపక్షంలో ఉన్న తమకు ఎలాంటి అనుమతులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. వాళ్ల హయాంలో రూ.1.81 లక్షల కోట్లు ఖర్చుపెట్టి నామమాత్రపు పనులు చేశారని మండిపడ్డారు. వాళ్ల హయాంలో నీటిపారుదుల శాఖను నిర్వీర్యం చేసిన ఘనత కేసీఆర్, హరీష్ రావులకు దక్కుతుందని చెప్పారు. తాము ప్రజాస్వామ్యతంగా పారదర్శకంగా ముందుకు పోతున్నామని చెప్పారు. వాళ్లు శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం బ్లాస్ట్ జరిగి.. 9 మంది చనిపోతే ఒక్కరూ కూడా ఎందుకు పరామర్శకు రాలేదని ప్రశ్నించారు. ఆరోజు రేవంత్ రెడ్డి వస్తుంటే కారులో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారని గుర్తుచేశారు. దేవాదులలో ఏడు మంది చనిపోతే.. ఆస్తిపంజరాలు ఐదేళ్ల తర్వాత దొరికాయని చెప్పారు. అప్పుడు హరీష్ రావు ఎప్పుడైనా ఆ విషయం గురించి మాట్లాడావా అని నిలదీశారు. ఎన్నో ప్రమాదాలు జరిగినప్పుడు వారి హయాంలో అడిగే నాథుడే లేరన్నారు. ఇక్కడికి వచ్చి పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మీరు జగన్‌తో కుమ్మక్కై ప్రగతిభవన్‌లో విందులు, వినోదాలు చేసుకుంటుంటే జగన్ కృష్ణానదిని దోచుకువెళ్లారని విమర్శించారు.. పాలమూరు రంగారెడ్డిలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ. 27,500 కోట్లు ఖర్చుపెట్టి ఒక ఎకరాకు కూడా నీరందించలేదని ధ్వజమెత్తారు. ఎస్ఎల్‌బీసీకి కరెంట్ కట్ చేస్తే డీ ఓటరింగ్ చేయలేక పనులు ఆగిపోయాయని చెప్పారు. అప్పుడు జగదీశ్ రెడ్డి మంత్రిగా ఉన్నాడు ఏమి చేశారని ప్రశ్నించారు.

# ప్రియుడితో కలిసి భర్తను చంపేందుకు కుట్ర పన్నిన భార్య



**-అక్రమ సంబంధానికి అడ్డువస్తున్నాడని భర్తను హత మార్చేందుకు భార్య పన్నాగం**

**వరంగల్ ప్రతినిధి ,27ఫిబ్రవరి,తరంగాలు:** అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని ప్రియుడుతో కలిసి భర్తను చంపాలని పథకం వేసిన భార్య, ఆమెకు సహకరించిన ప్రియుడి స్నేహితుడు ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ రాజ్ కుమార్ ల కేసును మిల్స్ కాలనీ పోలీసులు చేదించారు.ఈ నెల తేదీ 20 తేదీన డాక్టర్ సుమంత్ రెడ్డి తన క్లినిక్ కాజీపేటలో డ్యూటీ ముగించుకొని తన ఇంటికి వెళ్తున్న క్రమంలో బట్టుపల్లి శివారులో ఎస్ఆర్ స్కూల్ దాటిన తరువాత గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి చంపడానికి ప్రయత్నించారని తన తండ్రి ఫిర్యాదు మేరకు మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో హత్యాయత్నం కేసు నమోదు చేసి,సీరియస్ గా తీసుకోని అన్ని కోణాలలో దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు ఈ కేసులోని నిందితులను పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు.ఈ కేసుకు సంబందించిన వివరాలను పోలీసులు వెల్లడించారు.హంటర్ రోడ్ వరంగల్ కు చెందిన డాక్టర్ సుమంత్ రెడ్డికి వరంగల్ షిరిడీ సాయి నగర్ కు చెందిన ఫ్లోరా మరియ అను ఆమెతో 2016 సంవత్సరంలో ప్రేమ వివాహం జరిగింది.తర్వాత 2018 సంవత్సరంలో సంగారెడ్డిలో సుమంత్ రెడ్డి బందువుల విద్యాసంస్థలు ఉండగా వాటిని చూసుకోవడం కోసం అతని భార్య ఫ్లోరామరియ, డాక్టర్ సుమంత్ రెడ్డి సంగారెడ్డికి షిఫ్ట్ అయ్యారు. అక్కడ డాక్టర్ సుమంత్ రెడ్డి,సంగారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంట్రాక్టు పద్ధతిన మెడికల్ ఆఫీసర్ గా పనిచేస్తుండగా,తన భార్య ఫ్లోరా మరియ స్కూల్లో టీచర్ గా పనిచేస్తుండేది.బరువు తగ్గడానికి ఆమె సంగారెడ్డిలోని సిద్ధు జిమ్ సెంటర్ కి వెళ్తుండేది.సదరు జిమ్ సెంటర్ లో కోచ్ పని చేస్తున్న సంగారెడ్డి కొండాపూర్ లోని ఆదర్శ నగర్ కు చెందిన ఎర్రోల్ల శామ్యూల్ అనే అతను పరిచయమై వారిద్దరి మధ్య అక్రమ సంబంధంనకు దారితీసింది. ఈ విషయం డాక్టర్ సుమంత్ రెడ్డికి తెలవగా భార్య భర్తలకు గొడవలు జరిగాయి.ఈ గొడవల వల్ల డాక్టర్ సుమంత్ రెడ్డి అక్కడి నుండి తన ఫ్యామిలీని వరంగల్ కు షిఫ్ట్ చేశారు.తరువాత 2019 సంవత్సరంలో సదరు ఫ్లోరా మరియ ప్రభుత్వ లెక్చరర్ ఉద్యోగం పొంది జనగామ జిల్లాలోని పెంబర్తి సోషల్ వెల్ఫేర్ కాలేజీలో లెక్చరర్ ఉద్యోగం చేసుకుంటూ అక్కడ వుండేవారు.తర్వాత ఆ కాలేజ్ వరంగల్ లోని రంగశాయిపేటకు మారడంతో డాక్టర్ సుమంత్ రెడ్డి వరంగల్ లోని వాసవి కాలనీలో ఉంటూ కాజీపేటలో ప్రైవేట్ హాస్పిటల్ నడుపుకుంటూ ఉదయం వెళ్లి రాత్రి తన ఇంటికి వస్తుండేవాడు.సదరు ఫ్లోరా మరియ మాత్రం సంగారెడ్డిలో పరిచయమై వివాహేతర సంబంధం పెట్టుకున్న శామ్యూల్ తో తరచుగా ఫోన్లు మాట్లాడడం,వీడియో కాల్స్ మాట్లాడడం డాక్టర్ సుమంత్ రెడ్డి లేని సమయంలో సదరు శామ్యూల్ ను ఇంటికి పిలిపించుకొని అతనితో వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తూ ఉండగా అది తెలుసుకున్న డాక్టర్ సుమంత్ రెడ్డి ఆమెను మందలించేవారు.ఈ విషయంలో వారిద్దరికీ తరుచుగా గొడవలు జరుగుతుండేవి.దానితో సదరు ఫ్లోరా మరియ,శామ్యూల్ లు డాక్టర్ సుమంత్ రెడ్డిని ఎలాగైనా చంపాలని నిర్ణయించుకున్నారు.ఈ తరుణంలో శామ్యూల్ ఈ విషయాన్ని తన స్నేహితుడైన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ అయిన రాజ్ కుమార్వకు విషయం చెప్పి నీవు డాక్టర్ సుమంత్ రెడ్డి హత్యకు సహకరిస్తే నీకు సంగారెడ్డిలో ఇంటిని నిర్మించి ఇస్తానని చెప్పగా దానికి సదరు ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ రాజ్ కుమార్ ఒప్పుకొన్నాడు.తరువాత అందాజా 15 రోజుల క్రితం ఒక లక్ష రూపాయలు ఫ్లోరా మరియ,శామ్యూల్ కు ఫోన్ పే ద్వారా ట్రాన్స్ఫర్ చెయ్యగా అందులో నుండి ఖర్చులకు 50 వేల రూపాయలు శామ్యూల్ తీసుకొని,మిగిలిన 50 వేల రూపాయలు శామ్యూల్, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ రాజ్ కుమార్ కు ఇచ్చాడు.ఈ నెల 20న మధ్యాహ్నం సంగారెడ్డిలో ఒక సుత్తిని కొనుగోలు చేసి రాజకుమార్ యొక్క రాయల్ ఎన్ ఫీల్డ్ మోటార్ సైకిల్ పై బయలుదేరి కాజీపేటకు వచ్చి ముందుగా వారు అనుకున్న పథకం ప్రకారం డాక్టర్ సుమంత్ రెడ్డిని సీసీ కెమెరాలు,జనసంచారం లేని చీకటి ప్రదేశాన్ని ఎంచుకొని,రెక్కీ చేసుకుని వాళ్లు అనుకున్న పథకం ప్రకారం డాక్టర్ సుమంత్ రెడ్డి రాత్రి తన క్లినిక్ ముగించుకొని కారులో బట్టుపల్లి రోడ్డు నుండి రంగాశాయపేట వెళ్తున్న క్రమంలో తన వెనుక ఫాలో అయ్యి బట్టుపల్లి శివారులో ఎస్ఆర్ స్కూల్ దాటిన తరువాత ఉన్న చిన్న బ్రిడ్జి వద్ద డాక్టర్ తన కారు వేగాన్ని తగ్గించగా ఆ చీకటి ప్రదేశంలో అదే అదునుగా భావించిన శామ్యూల్ తనతో తెచుకున్న సుత్తితో కారు వెనుక ఇండికేటర్ ను కొట్టగా అట్టి శబ్దానికి డాక్టర్ సుమంత్ రెడ్డి తన కారును పక్కకు ఆపి ఇండికేటర్ వద్దకు వచ్చి చూస్తుండగా శామ్యూల్,రాజ్ కుమార్ లు సదరు డాక్టర్ సుమంత్ రెడ్డిని విచక్షణారహితంగా కొట్టి, గాయపర్చి,అతడు చనిపోయాడు అని భావించి అక్కడి నుండి వారు పారిపోయారు.తరువాత ఈ కేసును వరంగల్ ఏసీపీ నంది రామ్ ఆధ్వర్యంలో మిల్స్ కాలనీ సిఐ వెంకటరత్నం,టాస్క్ ఫోర్స్ సీఐ రంజిత్ కుమార్,మిల్స్ కాలనీ ఎస్సై సురేష్, కానిస్టేబుల్ లు బావ్ సింగ్,చంద్రశేఖర్,వెంకన్న, రాజు, జెలెందర్, టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ ఎండి గౌస్, టెక్నికల్ గా సహకరించిన ఏఏఓ సల్మాన్,ఐటీ కోర్ టీం కానిస్టేబుల్ నగేష్ లు నిందితుల కోసం ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఈ కేసులోని నిందితులైన ఏ1 ఎర్రోల్ల శామ్యూల్,ఏ2 గాదే ఫ్లోరా మరియ,ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ మంచుకురి రాజ్ కుమార్ లను పట్టుకొని గురువారం రిమాండ్ కు తరలించారు.ఈ కేసులో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనభరిచిన పోలీస్ అధికారులను వరంగల్ ఏసీపీ నందిరామ్ అభినందించారు.

# పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు కు కాకతీయ పురస్కారం

**27ఫిబ్రవరి,తరంగాలు:** బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు కాకతీయ పురస్కారం అందుకున్నారు.హనుమకొండ బాలసముద్రంలోని హయగ్రీవాచారి మైదానంలో ఇండస్ ఫౌండేషన్ వరంగల్ చైర్మన్,ఫౌండర్ ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో కళా రాజధాని చారిత్రక ఓరుగల్లు కేంద్రంగా ఆధ్యాత్మిక, సంస్కృతిక, కాకతీయ కళవైభవాలను ప్రోత్సహించాలనే ముఖ్య ఉద్దేశంతో గత 5 సంవత్సరాలుగా మహాశివరాత్రి పర్వదినాన ఆధ్యాత్మిక సంస్కృతిక సమ్మేళనంలో కాకతీయ సామ్రాజ్యం, శివ తత్వానికి ప్రతీక, ప్రతిష్టాత్మకమైన "కాకతీయ పురస్కారం" ను వివిధ రంగాలలో ప్రతిభను కనపరుస్తూ, సమాజంలో ఆదర్శంగా ఉంటూ, స్ఫూర్తి నింపుతూ మన ఓరుగల్లు వైభవాన్ని, తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేస్తున్న వారికి కాకతీయ పురస్కారం పేరు మీద అవార్డ్స్ అందిస్తున్నారు.వరంగల్ జిల్లా, ఖానాపురం మండలం, రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి - రమనీల దంపతుల పెద్ద కుమారుడు వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సిటీ ఆర్మ్డ్ రిజర్వు (ఏ.ఆర్) పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న, బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు). గత 20 సంవత్సరాలుగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ స్వయంగా 36సార్లు రక్తదానం చేయడం,తలసేమియా చిన్నారుల కోసం 64 రక్తదాన శిబిరాలు ఏర్పాటు



చేయడం, ఇప్పటి వరకు అత్యవసర సమయంలో ఉన్న వారికి 17,834 మందికి ఉచితంగా రక్తం అందించడం, 5రాష్ట్రాలలో రక్తదాన పై అవగాహన కల్పించడం, దీనితోపాటు అన్నదానం, అవయవదానం, విద్యాదానం, హరితహారం, స్వచ్ఛ - భారత్, కరోనా (కోవిడ్ - 19) కష్టకాలంలో 235 మందికి ప్లాస్మాదానం చేయడం, వృద్ధాశ్రమలకు ఆర్థిక సహాయం,జాతీయస్థాయి స్విమ్మింగ్ క్రీడలలో పాల్గొని, 2009 సంవత్సరంలో స్పోర్ట్స్ కోటాలో పోలీస్ కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించి, పోలీస్ శాఖలో ఉద్యోగం చేస్తూనే, రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడలు స్విమ్మింగ్ విభాగంలో 7 పతకాలు సాధించడం జరిగింది.నాకు సామాజిక సేవా,క్రీడా విభాగంలో ఈ పురస్కారం రావడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఇండస్ ఫౌండేషన్ వరంగల్ చైర్మన్, ఫౌండర్ ఏనుగుల రాకేష్ రెడ్డి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా కాకతీయ పురస్కారం - 2025 ను ప్రత్యేకంగా నా యొక్క భార్య కన్నె మమతతో ఈ అవార్డును అందుకోవడం జరిగింది. ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించిన ఇండస్ ఫౌండేషన్ వరంగల్ చైర్మన్, ఫౌండర్ ఏనుగుల రాకేష్ రెడ్డి, పురుషోత్తంకు, ఇండస్ ఫౌండేషన్ టీం సభ్యులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదేవిధంగా నాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ, ప్రోత్సహిస్తున్న నా యొక్క కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, నా యొక్క గురువులకు, వరంగల్ పోలీస్ శాఖ వారికి, రక్తదాతలకు, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

# మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్య



**వరంగల్ క్రైమ్,ఫిబ్రవరి 27,తరంగాలు:** మద్యంకు బానిసైన యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఏనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.వరంగల్ ఏనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీ నగర్ కు చెందిన జక్కోజు శివ కృష్ణచారి(31) కూలీ పని చేస్తుండేవాడు.ఈ క్రమంలో తరచు మద్యం సేవించేవాడు.మద్యానికి బానిసై రోజు ఇంట్లో భార్యతో గొడవపడేవాడు.ఈ క్రమంలో బుధవారం రోజు సాయత్రం మృతుడి భార్య,తల్లి ఇంటి ముందు కూర్చున్న సమయంలో మద్యం తాగి ఇంటికి వచ్చి ఇంటి లోపలికి వెళ్లి తలుపులు వేసుకున్నాడు.పడుకున్నాడని అనుకొని కొద్దిసేపటి తరువాత తలుపులు తీయకపోయే సరికి కిటికీలోంచి చూడగా ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకొని చనిపోయాడని మృతుడి భార్య జక్కోజు లావణ్య పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎనుమాముల ఇన్స్పెక్టర్ ఏ రాఘవేందర్ తెలిపారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

**-పోలింగ్ కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమలు కట్టుదిట్టమైన భద్రత చర్యలు**

**-పోలింగ్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 27(తరంగాలు) ఖమ్మం :** ఖమ్మం జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతుందని,పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నగరంలోని రిక్కబజార్ స్కూల్ జరుగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చేసిన ఏర్పాట్లను పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల్లో రద్దీ ఎక్కువగా ఉండకుండా ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు.పోలింగ్ ముగిసిన ఆనంతరం ఈవీఎం లను స్ట్రాంగ్ రూంలకు సురక్షితంగా తరలించే విధంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఖమ్మం జిల్లాలో 7 గురు ఏసీపీలు,16 మంది సీఐలు,25 మంది ఎస్సైలు 470 పోలీస్ సిబ్బంది ఎన్నికల బందోబస్తుకు విధులు నిర్వహిస్తున్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 27,(తరంగాలు):** మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామానికి చెందిన మారేపెల్లి సుధాకర్ ఇటీవల మరణించగా వారి చిత్ర పటానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరమర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండల కేంద్రానికి చెందిన మాజీ జడ్పిటిసి ఇల్లందుల మొగిలి తల్లి ఇల్లందుల ముత్తెమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే తీగారం గ్రామానికి చెందిన తౌటీ శంకరయ్య దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ కర్ణాకర్ రావు మాజీ మార్కెట్ చైర్మన్ లు బిక్షపతి గుజ్జల రాజు మాజీ జెడ్పిటిసి బేబీ శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు అయోధ్య మార్కెట్ డైరెక్టర్ ఇల్లందుల బాబు,మాజీ సర్పంచ్లు కుల్ల మోహన్ రావు, యాదగిరి, మాజీ ఎంపీటీసీలో శివయ్య ఎడ్ల వెంకటస్వామి, మండల యూత్ అధ్యక్షులు రాజేందర్, సారంగపాణి స్థానిక మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గణపేశ్వరునికి ఘనంగా మహా అన్నపూజ



**గణపురం ఫిబ్రవరి 27 తరంగాలు:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో బుధవారం లింగోద్భవ రుద్రాభిషేకం అనంతరం గురువారం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్న పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శివరాత్రి అనంతరం స్వామి వారికి మహా అన్న పూజ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. గురువారం ఉదయం గణపతి పూజ అనంతరం అర్చకులు గంగాధర్ వినయ్, నాగరాజు, విజయ్ కుమార్, శంకర్ లు మొదట రుద్రాభిషేకం అనంతరం మహా అన్న పూజ కార్యక్రమం నీ నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## మహా కుంభమేళలో పుణ్యస్నానాలు చేసిన ఎమ్మెల్యే దంపతులు





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 27 (తరంగాలు)** మహా కుంభమేళలో పుణ్యస్నానాలు చేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్, ఉమా దంపతులు. మహబూబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ మహా కుంభమేళలో పుణ్య స్నానాలు చేసి మహబూబాబాద్ నియోజకవర్గంలోని ప్రజలందరినీ ఆదేవుడు మంచిగా ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని వేడుకున్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ



**జఫర్ గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 27,(తరంగాలు):** మండలంలోని కోణాచలం గ్రామంలోని ప్రమాద శాత్తు మంటలు అంటుకొని పెంకుటిల్లు పూర్తిగా దగ్ధమైన జోగు బాబు, జోగు రాజు కుటుంబాలను గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లు రాపర్తి సోమయ్య, మండల కార్యదర్శి గుండెబోయిన రాజు సందర్శించి కుటుంబాలను ఓదార్చడం జరిగింది. వారు మాట్లాడుతూ ఇల్లు దగ్ధం లో రెండు కుటుంబాలు నిరాశ్రయులైనర కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్పందించి నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు

## రోళ్లకల్ శంభుని గుడిలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు








**-కీ.శే.నాగపురి సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు**

**-గెలుపొందిన మహిళలకు బహుమతులంగా చేసిన ట్రస్ట్ చైర్మన్ నాగపురి రాజా గౌడ్**

**పర్వతగిరి,27ఫిబ్రవరి, తరంగాలు :** ఘనంగా రోళ్లకల్ శంభుని గుడి లో మహా శివరాత్రి ఉత్సవాలు జరిగాయి. ఈ మహా శివరాత్రి ఉత్సవాలలో భాగంగా కీ. శే.నాగపురి సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో చాలామంది మహిళలు ఉత్సవంగా పాల్గొన్నారు. ఈ ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచిన మహిళలకు కీ. శే.నాగపూర్ సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ నాగపురి రాజా గౌడ్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమానికి సహకరించిన రోళ్లకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి సుమన్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతులు మూడు దేవి, సంకినేని లలిత, మడ్డి అక్షయ, మూడు సుష్మిత, గాజుల హన్సిక, మూడు అఖిల్, ద్వితీయ బహుమతి మహిళలు మడ్డి దీక్ష, మూడు అర్చన, బొమ్మెర అశ్విని, గుగులోత్ శాంతి, మడ్డి శారద, బానోత్ అనిల్ బహుమతులు అందుకున్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ





**రాయపర్తి,27ఫిబ్రవరి, తరంగాలు :** బాధిత కుటుంబాలను మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం పరామర్శించారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు ఐత రాకేష్ తండ్రి ఐత ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం బురాన్ పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల సుధాకర్ తండ్రి పిట్టల సోమయ్య ఇటీవల



అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి కోయు నివాస ప్రాంతాలలో కలెక్టర్ పర్యటన









**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 27(తరంగాలు):** లక్ష్మీదేవిపల్లి మండలం పునుకోడు చెలక గ్రామపంచాయతీ పరిధిలోని చింతల మేది మద్ది గుంపు గుత్తి కోయ ఆవాసాలలో గుత్తి కోయిల జీవనస్థితిగతులను వారికి అందుతున్న మౌలిక వసతుల గురించి తెలుసుకునుటకు గురువారం ఆ ప్రాంతాలలో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా కలెక్టర్ మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్ తో కలసి గుత్తి కోయ ఆవాసాలకు ద్విచక్ర వాహనం మీద చేరుకున్నారు. అనంతరం ఆయన ఆవాసాలలో త్రాగునీరు కొరకు ఏర్పాటు చేసుకున్న చెలమలను పరిశీలించారు. అక్కడ ఉన్న గుత్తి కోయిలతో ముచ్చటించి వారి యొక్క జీవన విధానం స్థితిగతులను ఉపాధి గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారితో అటవీ సంపదను కాపాడాలని పోడు కొట్టడం చట్ట వ్యతిరేకమని ఎవరు చెట్లను నరకరాదని సూచించారు. గుత్తి కోయిల అభివృద్ధి కొరకు నిత్యం కృషి చేస్తున్నామని విద్య వైద్య రవాణా సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. విలువైన జీవితాన్ని అందించడానికి గాను త్రాగునీరు మౌలిక వసతులు కల్పించడానికి సరైన రహదారి మార్గం కూడా లేనందున చింతల మెదిలో నివసించే 6 కుటుంబాల వారు రోడ్డుకు చేరువుగా రావాలని దాని ద్వారా అన్ని మౌలిక వసతులు సౌకర్యాలు అందిస్తామని కలెక్టర్ సూచించారు. గ్రామస్తులు త్వరలో తమ నిర్ణయం తెలియజేస్తామని కలెక్టర్ కు తెలిపారు. గ్రామంలో త్రాగునీరు కోసం సంపు నిర్మాణం చేపట్టాలని మిషన్ భగీరథ ఈఈని ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఎంపీడీవో చలపతిరావు, మిషన్ భగీరథ డి ఈ శివయ్య, ఏఈ వెంకటస్వామి, పంచాయతీ కార్యదర్శులు, అటవీ శాఖ అధికారులు స్థానికులు పాల్గొన్నారు.

# నిధులను సమర్ధవంతంగా వినియోగిస్తూ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలి





**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో ప్రజలకు అండగా ఉంటాం**

**-కుక్కల బెడద సమస్య పరిష్కారానికి పటిష్ట చర్యలు**

**ఖమ్మం జిల్లా బ్యూరో/ఫిబ్రవరి 27(తరంగాలు) ఖమ్మం :**

నిధులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ లబ్ధిదారులు నాణ్యతతో కూడిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ ఏన్కూరు మండలం,రేపల్లెవాడ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల అవగాహన సదస్సులో పాల్గొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రణాళిక వివరాలను కలెక్టర్ లబ్ధిదారుల నుంచి అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించారు.గ్రామంలో రైతులు ఎటువంటి పంటలు పండించుకుంటు న్నారు,దిగుబడి ఎంత వస్తుంది,గ్రామాల్లో ఇతర సమస్యల గురించి కలెక్టర్ తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.... ఇందిరమ్మ ఇండ్లు ఎలా కట్టుకోవాలి అనే స్వేచ్ఛ పూర్తిగా లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిందని అన్నారు.సొంత ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని పూర్తి స్థాయిలో సమర్థతతో వినియోగిస్తూ నాణ్యతతో కూడిన ఇంటి నిర్మాణం చేయాలని అన్నారు.ఇంటి నిర్మాణం ప్రణాళిక,ఎంత ఇసుక అవసరం,ఎంత సిమెంట్,ఇటుక కావాలి మొదలగు అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే మేస్త్రీలు తక్కువ ఖర్చుతో ఇంటి నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని,నాణ్యతతో కూడిన పరికరాలు తక్కువ ధరకు కొనుగోలు చేసేలా చొరవ చూపాలని కలెక్టర్ కోరారు.ఏన్కూరు మండల హెడ్ క్వార్టర్ తహసిల్దార్ కార్యాలయంలో మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం జరుగుతుందని, అక్కడ చూసి అవసరమైన వారు నేర్చుకోవాలని అన్నారు.మన దగ్గర ఉన్న డబ్బును దుర్వినియోగం చేసుకోకుండా నాణ్యతతో ఇండ్లు నిర్మించుకునేందుకు ఈ అవగాహన కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు.మనం కట్టుకునే ఇంటిలో చార్జింగ్ పాయింట్స్ ఎక్కడ పెడుతున్నాం,మిక్సీ పెట్టుకోవడానికి కేబుల్ ఎక్కడ ఉంటుంది వంటి ప్రతి అంశాన్ని కూడా ప్లాన్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రతి చిన్న అంశంలో మనం శ్రద్ధ వహించి ఇంటి నిర్మాణం చేస్తే ఆశించిన బడ్జెట్లో మంచి ఇల్లు మనకు సిద్ధమవుతుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ప్రతి మండల కేంద్రానికి తీసుకుని వచ్చే బాధ్యత జిల్లా యంత్రాంగం తీసుకుంటుందని, మండల కేంద్రం నుంచి లబ్ధిదారుడు ఇంటి నిర్మాణానికి తక్కువ ధరతో ఇసుక తరలించేలా చూడాలని అన్నారు.మండల కేంద్రంలో పెట్టే ఇసుక డంప్ దుర్వినియోగం కాకుండా చూసుకోవాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సంపూర్ణ అవగాహన ఉండాలని కలెక్టర్ తెలిపారు. భూమి పూజ నుంచి గృహప్రవేశం వరకు ఇంటి నిర్మాణంలో ప్రతి అడుగులో లబ్ధిదారులకు తోడ్పాటు అందిస్తామని అన్నారు.సిమెంట్ కూడా ఇందిరమ్మ లబ్ధిదారులకు తక్కువ ధరకు సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని,ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు.రేపల్లె వాడ గ్రామంలో కుక్కల సమస్య గురించి తెలుసుకున్న కలెక్టర్ వీధి కుక్కలను పట్టుకొని ఖమ్మంలో ఉన్న ఆనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ లో వాటికి ఆపరేషన్ చేయించాలని ఎంపీడీఓ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి శ్రీనివాసరావు,ఏన్కూరు మండల తహసీల్దార్ శేషగిరిరావు,ఎంపిడివో రమేష్,రేపల్లెవాడ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బేస్ బాల్ పోటీలకు మహబూబాబాద్ జట్లు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 27 (తరంగాలు)**

సిద్ధిపేట జిల్లా గజ్వేల్ లో ఈనెల 28 నుండి మార్చి 2 వరకు జరిగే రాష్ట్రస్థాయి బేస్ బాల్ సబ్ జూనియర్ పోటీలకు జిల్లా బాలబాలికల జట్లు మహబూబాబాద్ నుంచి తరలి వెళ్లాయి. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు వచ్చే నెల పంజాబ్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అవుతారు. మహబూబాబాద్ జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన బాల, బాలికల జట్టు ఈ పోటీలో పాల్గొనేందుకు ఈనెల 25న ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన సెలక్షన్స్ లో అత్యంత ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా బేస్బాల్ అసోసియేషన్ సెక్రెటరీ కల్లూరి ప్రభాకర్ సాట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆవారి శ్రీనివాస్, నేరడ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బాలాజీ నాయక్, ఇనుగుర్తి మోడల్ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం మండల టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు కత్తి జంపన్న గౌడ్ ప్రమదశత్తు మరణించారు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 27 (తరంగాలు)**

మహబూబాబాద్ జిల్లా, ఇల్లందునియెజకవర్గం, బయ్యారం మండల కేంద్రానికి చెందిన టిడిపి మాజీ పట్టణ అద్యక్షుడు కత్తి జంపన్న గౌడ్ నిన్న ప్రమాదవశాత్తూ బైక్ పై నుండి పడటం వలన తలకు తీవ్ర గాయమై మృతి చెందినాడు.ఈ రోజు బయ్యారం లో జంపన్న మృతదేహం పై టిడిపి జండాను కప్పి, ఘనంగా నివాళు లు అర్పించి, ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన కోండపల్లి రామచందర్ రావు టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు మహబూబాబాద్ . ఈ సందర్భంగా రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ జంపన్న క్రమశిక్షణ కలిగిన టిడిపి నాయకుడని,తను ప్రజల్లో చిన్న ,పెద్ద అని తెడాలెకుండా అందరితో మన్ననలు పొందిన వాడని అతని హఠాన్మరణం పార్టీకి తీరని లోటని తెలిపారు. వారి కుటుంబాన్ని త్వరలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కలిపించి పార్టీపరంగా అన్నివిధాలుగా ఆదుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు బయ్యారం మండల పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు కోటేశ్వర్ రావు,శ్రీహరి,మాజీ అధ్యక్షుడు చంద్రయ్య ,రైతు నాయకులు హరినాథ్ బాబు, బాబురావు, కోల్లు వెంకటేశ్వర్ రావు, పాపారావులు ఉన్నారు.

# విద్యుత్ ఘాతంతో పూర్తిగా కాలిపోయిన ఇల్లు





**-బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 27,(తరంగాలు):**

మండలంలోని కోనాయిచలం గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు జోగు బాబు, రాజు ఇల్లు విద్యుత్ ఘాతంతో పూర్తిగా కాలిపోవడంతో విషయం తెలుసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి ఇంటికి వెళ్లి దగ్ధం అయిన ఇంటిని పరిశీలించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వెంటనే బాధితులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. వెంటనే స్థానిక అధికారులకు మొదటి విడతలోనే ఇల్లు మంజూరు చేసి వారు ఇల్లు కట్టుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జోగు బాబు, రాజు కుటుంబాలకు 1క్వింటా బియ్యంతో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు మహిళలను ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించారు. వ్యవసాయ పనులు ఎలా జరుగుతున్నాయి.ఉపాధి హామీ పనులకు వెళ్తున్నారారోజు ఎంత కూలీ వస్తుంది అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూమి లేని వారు ఉపాధి హామీ వెళ్లాలని అప్పుడే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాది 12వేల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని వివరించారు. అనంతరం ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్ పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఎక్కడా లేని విధంగా ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 30లక్షలు మంజూరు ఇస్తే ఇప్పటి వరకు పనులు చేయకుండా ఎం చేస్తున్నారని మండిపడ్డారు. వచ్చే జూన్ నాటికీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ తీగల కర్ణాకర్ రావు,కాంగ్రెస్ నాయకులు ఇల్లందుల శ్రీనివాస్, ఎడ్ల వెంకటస్వామి,సుధాకర్ బాబు, భాస్కర్, అశోక్,మాజీ సర్పంచ్ సంపత్ రెడ్డి,హరిప్రసాద్, వినయ్ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి గణపేశ్వరాలయం హుండి లెక్కింపు .




**పాలేరు ఆర్సీ 27పిబ్రవరి (తరంగాలు).**

పాలేరు నియోజకవర్గంలో కూసుమంచి లోని శివరాత్రి పర్వదినం బుధవారం శివ పార్వతుల కళ్యాణం. ముగియగా గురువారం ఉదయం దేవాదాయశాఖ జిల్లా అధికారుల సమక్షంలో ఆలయ చైర్మన్ రేల.ప్రదీప్ రెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు చేపట్టారు. బహిరంగ వేలం పాటల ద్వారా 2,34500 రూపాయలు ,దుకాణాల ద్వారా 69,300. రూపాయలు ,అర్చన టిక్కెట్లు, ప్రత్యేక దర్శనం,అభిషేకాల ద్వారా 2,77,691 రూపాయలు ,హుండీ ద్వారా 3,73,397 రూపాయలు ,విరాళాలద్వారా2 ,61,487రూపాయిలు , కళ్యాణ కట్నాల ద్వారా వచ్చిన విరాళాలు 13,800 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. ఇంకా వస్తువు, ఆహార పధార్ధాల ద్వారా వచ్చిన లెక్కను సరి చూసి మరో మూడు నాలుగు రోజుల్లో పాలక మండలి సమావేశంలో తెలుపుతమని అన్నారు. మొత్తం మీద గత ఏడాది ఆదాయం 9,59,832లక్షలు రాగా ఈ సంవత్సరం ఆదాయం 12,30,750లక్షల రూపాయలు వచ్చిందని అధికారులు తెలిపారు. గత ఏడాది కంటే ఈ ఏడాది మూడు లక్షల రూపాయల ఆదాయం పెరిగినట్లు అధికారులు తెలిపారు..,

# మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలి

**-బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 27 (తరంగాలు)**



షతాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న కుటుంబం జిల్లా లో ఏదన్నా వుంది అంటే అది జెన్నారెడ్డి కుటుంబం కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకి అండగా వుంటూ కష్టం వచ్చింది అని ఎవరు తలుపు తట్టిన నేనున్న అంటూ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ మొన్న జరిగిన ఎన్నికల్లో మహబూబాబాద్ జిల్లా పరిధిలోని 5 గురు ఎమ్మెల్యేలను అత్యధిక మెజార్టీని ఇచ్చిన భరత్ చందర్ రెడ్డి ఎమ్మెల్యే కోటాలోని ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని జిల్లా వ్యాప్తంగా మెజారిటి కార్యకర్తలు, నాయకులు,కోరుకుంటున్నారు. కావున ఏఐసీసీ మరియు పీసీసీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులను కోరుచున్నాను.బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి.

# వైద్య విద్యార్థిని సన్మానించిన స్నేహితులు



**గణపురం ఫిబ్రవరి 27 తరంగాలు:** మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో బుధవారం వైద్య విద్యార్థి వేముల చరణ్ తేజ ను నియర్ అండ్ డియర్ ఫ్యామిలీ ఫ్రెండ్స్ ఘనంగా సన్మానించారు. భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి వైద్యుడు వేముల స్వామి. రమ. కుమారుడు వేముల చరణ్ తేజ.2024 లో ఎంబిబిఎస్ సీటు సాధించాడు. కాగా నిజామాబాద్ లోని మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ చదువుతున్నాడు. పాత మిత్రులైన తోటి వైద్య బృందం కుటుంబ సమేతంగా హాజరై చరణ్ తేజ ను బోకే ఇచ్చి శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం ఆర్ఎంపి పి.ఎం.పి మండల అధ్యక్షుడు నడిగోటి రాములు. జిల్లా చైర్మన్ చాగర్తి లక్ష్మీనారాయణ. ఎథిక్స్ కమిటీ చైర్మన్ కూతురు రమణ జిల్లా కోశాధికారి దౌడు రమేష్ .జిల్లా ఉపాధ్యక్షులు దూలం కుమార్ గౌడ్. మండల కోశాధికారి ఎండి అజ్మత్. మండల ఉపాధ్యక్షులు ఒడపెల్లి భాస్కర్. కర్రు రఘు. సహాయ కార్యదర్శి ఐత శ్రీధర్. ధనంజయ. నగేష్. రాచర్ల రామకృష్ణ. కడారి మహేందర్. సంధ్య. తదితరులు పాల్గొన్నారు.

# మద్దెల ఎస్తేర్ రాణి సేవలు చిరస్మరణీయం









## -ఎస్తేర్ రాణి మరణం బాధాకరం
## -ఆమె మృతికి పలువురు నివాళులు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 27(తరంగాలు):** స్వర్గీయ మద్దెల ఎస్తేర్ రాణి సేవలు చిరస్మరణీయమని పలువురు పేర్కొన్నారు. ప్రముఖ కవి సినీ గీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు హెూల్డర్ ఉపాధ్యాయ సంఘాల నాయకుడు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ సతీమణి మద్దెల ఎస్తేర్ రాణి అనారోగ్యంతో మృతి చెందారు. చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ వద్ద గల సారయ్య కాలనీలో ఉన్న గృహంలో ఉంచిన మద్దెల ఎస్తేర్ రాణి పార్థివ దేహాన్ని ఎమ్మెల్యేలు కూనంనేని, కోరం కనకయ్య, మాలోత్ రాందాస్ నాయక్ తో పాటు పలువురు సందర్శించి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ దివంగత మద్దెల ఎస్తేర్ రాణి ప్రేమ ఆత్మీయత అనురాగాలకు మారు పేరుగా మంచికి మానవత్వానికి మరో పేరుగా నిరంతర సేవ తత్పరతతో ఇటు సామాజిక సేవా రంగంలోనూ అటు ఆత్మీయ రంగంలోనూ ఎన్నో త్యాగాలు చేసి సేవలందించడం జరిగిందని తెలిపారు. సింగరేణి కాలరీస్ మాజీ హెడ్ నర్స్ సౌదీ అరేబియాలో నర్సింగ్ డైరెక్టర్గా సేవలందించిన మానవతామూర్తి మమతల మాతృమూర్తి ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ కు ప్రేమ మూర్తి సహధర్మచారిణి సతీమణి అయిన మద్దెల ఎస్తేరు రాణి ప్రేమ అనురాగాలకు సేవా తత్పరతలకు స్ఫూర్తిదాయకురాలని తెలిపారు. ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఎస్తేర్ రాణి ఇద్దరు కూడా సామాజిక సేవా తత్పరులని ప్రేమతో పెళ్లి బంధాన్ని పెనవేసుకున్న మేడ్ ఫర్ ఈచ్ అదర్ ఆదర్శ జంట అని పేర్కొన్నారు. ప్రేమ పెళ్లి చేసుకున్న వీరిరువురు ప్రేమ అనే పదానికి అసలు సిసలైన నిర్వచనం అని అన్ని వర్గాల మానవ సంపదను అశేషంగా సంపాదించుకున్న ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఒంటరివాడు కాదని ఇకనుండి మనమందరము అతనికి తోడుగా ఉండి అండగా నిలుస్తామని ధైర్యపరిచారు.దైవజనులు బ్రదర్ విజయ్ కుమార్ బ్రదర్ అబ్రహం బ్రదర్ కృపానంద రావు పాస్టర్ శేషగిరిలు దైవ సందేశాన్ని అందించిక్రైస్తవ భక్తి గీతాలను ఆలపించారు. ఆత్మీయ కన్నీటి నివాళి కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కూనంనేని, కోరం కనకయ్య, మాలోత్ రామదాసు నాయక్, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్కె సాబీర్ పాష, కొత్తగూడెం క్లబ్ సెక్రటరీ లయన్ కోనేరు పూర్ణచంద్రావు, కాటి అశోక్, సుజాత, మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, దైవజనులు బ్రదర్ విజయకుమార్, బ్రదర్ అబ్రహం, బ్రదర్ కృపానందరావు, పాస్టర్ ఎం.శేషగిరి, పాస్టర్ రవి పాల్ పాస్టర్ జాన్ సందీప్, పాస్టర్ మహేష్, పాస్టర్ ఇజ్రాయిల్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జేబీ శౌరి, ఊకంటి గోపాలరావు, ఆళ్ళ మురళి, అబ్దుల్ రజాక్, అర్జునరావు, అంతోటి పాల్, చింతలపూడి శేఖర్, బిక్కసాని నాగేశ్వరరావు, ఏరియా సింగరేణి జిఎం శాలెం రాజు, సిఎస్ఐ చర్చ్ సెక్రటరీ వినయ్ కుమార్, మండే వీర హనుమంతరావు, పి ఆర్ టి యు నుండి వెంకటేశ్వర్లు, బి.రవి, పుల్లయ్య, నాగరాజేశ్వరరావు, ఎండి షఫీ అహ్మద్, జహంగీర్ షరీఫ్, యుటిఎఫ్ నుండి వెంకటేశ్వర్లు, రాజా, రాంబాబు, రమేష్, ఎస్ టి యు నుండి లోగానే శ్రీనివాస్, మేకల జ్యోతి రాణి, మంగీలాల్, చందర్,ఏఐటీయూసీ సింగరేణి ట్రేడ్ యూనియన్ నాయకులు వంగ వెంకట్, రమణమూర్తి, ఐ ఎన్ టి యు సి ట్రేడ్ యూనియన్ నాయకులు రజాక్, సిపిఎం నాయకులు మచ్చ వెంకటేశ్వర్లు, అన్నవరపు కనకయ్య, బత్తుల వీరయ్య, బిజెపి రాష్ట్ర నాయకులు రంగా కిరణ్, కళామతల్లి మేటి ప్రముఖులు మారపాక కృష్ణస్వామి, కలవల రామదాసు, బొమ్మా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అల్లి శంకర్, సినీనటులు గుప్తా సినీ దర్శకులు సుభాకర్, పోలీసు ఏసిపి సబ్బతి విష్ణుమూర్తి, పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ చెన్నూరి శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ విజయ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ అల్లూరి నాగరాజు, డాక్టర్ వెంపటి శాంతన్ బాబు, డాక్టర్ శంకర్ నాయక్, డాక్టర్ రవి బాబు, పాత్రికేయ సోదరులు ఇమంది ఉదయ్ కుమార్ కల్లోజి శ్రీనివాస్, రాజేందర్, ప్రభాకర్ రెడ్డి, సుధాకర్, రత్నాకర్,దళిత గిరిజన బహుజన సంఘాల నాయకులు మల్లెల రామనాథం, ఎర్రా కామేష్, గిద్ల పరంజ్యోతిరావు, కాకెల్లి సైమన్, పూల రవీందర్ కొప్పురి నవతన్, వరప్రసాద్, గుడివాడ రాము, మందా హనుమంతు, మంద వెంకన్న, గుండా రమేష్, బోడా గణేష్, గుగులోత్ కృష్ణ దేవీలాల్, లాలు, జ్ఞాన, రమేష్ నాయక్, నర్సింగరావు, శ్రీనివాస యాదవ్, వై.శ్రీను, జాస్ బుజ్జి , బండి రమేష్, బండి వెంకన్న, తుమ్మురు రాములు, శాంత కుమారి, లావణ్య, రజిత, మహిళా సంఘాల నాయకురాళ్లు మల్లెల ఉషారాణి, మునీల, బడికల పుష్పలత, కల్పన,పొన్నెకంటికి సంజీవ రాజు, సింగరేణి రిటైర్డ్ జనరల్ మేనేజర్ అందెల ఆనందరావు, జిఎం మేకల కనకయ్య, ఏజీఎం శ్రీకాంత్, సింగరేణి ఏరియా ఎస్సీ లైసెన్ ఆఫీసర్ కలవల చంద్రశేఖర్, వేము రత్నాకర్ జేబీ.మోహన్, బత్తుల వాసు, వీరు, భరత్, సామ్యూల్ విజయరాజ్, కుటుంబ సభ్యులు మద్దెల అభిషేక్, జెరూష, మద్దెల ఆదర్శ్, సంజయ్, సుమన్, కిరణ్ చింటూ, పాల్ సుహాస్, రేవంత్, డాక్టర్ జోసఫ్, సామంతుల శంకర్, నాగరాజు, బేతనియా చర్చి నుండి బ్రదర్స్, సిస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 27,(తరంగాలు )** మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఇల్లందుల రాజు తల్లి ఇల్లందుల ముత్తమ్మ దశదినకర్మలో తెలంగాణ రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రివర్యులు స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొని ముత్తమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలోమండల కోఆర్డినేటర్ మహేందర్ రెడ్డి, కడారి శంకర్,కుమార్, మారపల్లి కరుణాకర్, భాస్కర్, నరేష్, వరుణ్ అందుబాటులో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కోటగుళ్ళ లో ఘనంగా శివరాత్రి మహాజాగరణ







**-ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గండ్ర ఎమ్మెల్సీ సిరికొండ**
**-నేత్రపర్వంగా శివ కళ్యాణ మహోత్సవం**
**-కళ్యాణ క్రతువులు నిర్వహించిన తాసిల్దార్ అంబటి రజిత సురేష్ దంపతులు**
**-కళ్యాణోత్సవంలో పాల్గొన్న డాక్టర్ రాజేశ్వరప్రసాద్, నవీన్ కుమార్ దంపతులు**
**-భక్తులతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం**

**గణపురం ఫిబ్రవరి 27 తరంగాలు:** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శివరాత్రి జాగరణ మహోత్సవాల్లో భాగంగా బుధవారం ఆలీ ప్రాంగణంలో కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం రాత్రి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి లు కోట గుళ్ళను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయంలో కల్యాణోత్సవ క్రతువులను తాసిల్దార్ అంబటి రజిత సురేష్ దంపతులు, నిర్వహించారు కళ్యాణోత్సవ కార్యక్రమానికి లలిత నర్సింగ్ హెూమ్ నిర్వాహకులు ఆలయ పోషకులు డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ లలితా దేవి దంపతులు జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు పాల్గొన్నారు. కళ్యాణోత్సవ కార్యక్రమానంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల పాఠశాలల నుండి, విద్యార్థులు కళాకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి జాగరణ ఉత్సవాల్లో పాల్గొని మంచి ప్రతిభను కనపరిచారు. ముఖ్యంగా కూచిపూడి భరతనాట్యం బృందాలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. కనివిని ఎరగని రీతిలో కోటగుళ్లలో శివరాత్రి జాగరణ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. శివరాత్రి జాగరణ సందర్భంగా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చిట్యాల సిఐ మల్లేష్ గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# ఘనంగా కోనాపురం శ్రీలక్ష్మీనరసింహాస్వామి గుట్టపై మహాశివరాత్రి ఉత్సవాలు







**-ఉత్సవాల్లో గుడి నిర్మాణంలో భాగంగా పలుమార్లు తన దాతృత్వాన్ని చాటుకున్న ఏడ్ల నరేందర్ రెడ్డిని సత్కరించిన గ్రామస్తులు...**
**-సాంస్కృతిక కార్యక్రమాలలో భక్తి పాటలకు నృత్యం వేస్తూ అలరించిన చిన్నారులు...**

**చెన్నారావుపేట ఫిబ్రవరి 27 (తరంగాలు)**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,కోనాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహాస్వామి దేవాలయ గుట్టపై బుధవారం ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించారు.ఇందులో భాగంగా గుడి నిర్మాణంలో పలుమార్లు తన దాతృత్వాన్ని చాటుకున్న ఏడ్ల నరేందర్ రెడ్డిని సత్కరించారు.గుడి నిర్మాణ సమయంలో నీటి సప్లై చేయడానికి మోటార్, పైపులు మరియు గర్భగుడిలోని టైల్స్ లను అందించడంతోపాటు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు గ్రామస్తులకు నరేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉదయం నుండే వేదమంత్రాలతో రుద్ర హెూమాలు, సాయంత్రం వచ్చిన భక్తులచే లింగభిషేకాలు ఆలయ అర్చకులు నిర్వహించారు. జాగారాలతో వచ్చినటువంటి భక్తులకు అల్పాహారాన్ని అందించడంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించడానికి ఎల్ఈడి ప్రొజెక్టర్ ఏర్పాటు చేశారు.ఈ ఉత్సవాలలో భాగంగా చిన్నపిల్లలు నాట్యాలు వేస్తూ వచ్చినటువంటి భక్తులను మరియు గ్రామస్తులను అలరించారు. సంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న వారిని దేవాలయ కమిటీ మరియు గ్రామస్తులు అభినందించారు. వచ్చే నెలలో శ్రీ లక్ష్మీనరసింహాస్వామి జాతర రానున్న నేపథ్యంలో గుడి నిర్మాణం, భక్తులకు కావలసిన ఏర్పాట్లకు దాతలను ఆహ్వానిస్తున్నట్లు దేవాలయినిర్మాణాన్ని ఈ దశ వరకు తీసుకువచ్చిన దాతలు అందరికీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని ఆలయ అర్చకులు శివకృష్ణచార్యులు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు ఉప్పుల రఘుపతి, మండల అనిల్, గంధం నాగరాజు, హనుమాన్ల మల్లేశం, రాధారపు కుమారస్వామి, శివభక్తులు, గ్రామ నాయకులు,కులపెద్దలు, మహిళలు, చుట్టుపక్క గ్రామాల ప్రజలు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా అక్రమ వెంచర్లు










**-అనుమతులు లేకుండానే వెంచర్ ఏర్పాటు**
**-వెంచర్ ఏర్పాటు కోసం అక్రమ మట్టి రవాణా**
**-ప్రభుత్వ భూముల నుండి వందల ట్రిప్పుల్లో మట్టి రవాణా**
**-చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు**

**తొర్రూర్ ఫిబ్రవరి 27 తరంగాలు**
మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం గోపాలగిరి గ్రామంలో వ్యవసాయ భూములను ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. వెంచర్ పేరిట సాగు భూములలో అక్రమ వెంచర్లు ఏర్పాటు,ఏర్పాటు కొరకు ప్రభుత్వ భూమి నుండి,అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టి, లే అవుట్లను అధికారుల అండదండలతో ఏర్పాటు చేస్తున్నారు. ఈ అంశంపై రెవెన్యూ అధికారులు కానీ పంచాయతీ అధికారి గాని చూచి చూడనట్టు ఉండడం చెర్చనీ అంశంగా మారింది. పది నుంచి 20 ట్రాక్టర్లు మట్టి తరలిస్తున్నారని రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఆ ప్రాంతానికి రాకపోవడం, పలు అనుమానాలకు తావిస్తోంది, దీనికి కారణం అధికారులకు ముడుపులు ముట్టాయని స్థానికులు చెప్పుకొస్తున్నారు. రియాల్టర్ల అక్రమ నయా రియల్ ఎస్టేట్ దందాకు అధికారుల ఉదాసీనతే కారణమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి అక్రమ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముకాస్తున్న అధికారులపై రియల్ ఎస్టేట్ వ్యాపారులపై జిల్లా కలెక్టర్ స్పందించి న్యాయ విచారణ చేపట్టి తగు చర్యలు చేపట్టాలని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**అక్రమ మట్టి తరలిస్తున్న రియాల్టర్లకు అనుమతులు ఉన్నాయా**
అక్రమంగా ప్రభుత్వ స్థలం నుండి మట్టిని తరలిస్తున్న రియాల్టర్లకు ఏమైనా అనుమతులు ఉన్నాయా అని తాసిల్దార్ శ్రీనివాసునుఅడుగగా,లేవని చెప్పుకుంటూ తన దృష్టికి ఇప్పుడే వచ్చిందని చెప్పడం హాస్యస్పదంగా మారింది. గత రెండు రోజుల నుండి మట్టి దందా రియాల్టర్లు చేస్తున్నారని ఆర్ ఐ కి తెలపడం జరిగిందని ఎందుకు ఆపలేకపోతున్నారని ప్రశ్నించగా, మేం ఎన్నికల హడావుడిలో ఉన్నామంటూ సమాధానం దాటవేయడం విశేషం.అనుమతులు లేని అక్రమ మట్టి దందాపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం

**తొర్రూరు మండల తహశీల్దార్ శ్రీనివాస్**
గోపల గిరి గ్రామపంచాయతీ పరిధిలో అక్రమ వెంచర్ను ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమి నుండి మట్టిని తరలించినట్టుగా తనకు సమాచారం అందిందని ఈ అంశంపై న్యాయవిచరణ చేపట్టి, అక్రమంగా తరలించిన మట్టిని సీజ్ చేసి మట్టిని తరలించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పత్రికలకు వెల్లడించారు

# ఢిల్లీ సదస్సుకు తరలిన సిపిఐ ఎంఎల్ (మాస్ లైన్) శ్రేణులు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 27 (తరంగాలు)**
ఆర్ఎస్ఎస్, బిజెపిల మతోన్మాద, కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా ఫిబ్రవరి 28న జరుగు అఖిలభారత సరస్సుకు మహబూబాబాద్ జిల్లా నుండి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ శ్రేణులు తరలి వెళ్ళినారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న మాట్లాడుతూ దేశంలో మతం ముసుగులో హిందుత్వ శక్తులు మైనార్టీ మతస్తులు, కులస్తులపై ప్లాను ప్రకారం దాడులు సాగిస్తుందని అన్నారు. మోడీ 11సంవత్సరాలుగా అనుసరిస్తున్న రాజకీయ విధానాలతో భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉందని అన్నారు. దేశ ప్రజల సాంప్రదాయ ఆచారాలను రాజకీయం చేస్తూ విద్వేషాలు పెంచుతున్నారని ఆరోపణలు చేశారు. కార్పొరేట్ కంపెనీలైన అదాని, అంబానీ లాంటి వారికి అనుకుల చట్టాలు చేస్తూ సర్వసంపదలు దోచి పెడుతున్నారని అన్నారు. పేద మరింత పేదలు గా ధనికులు శతకోటిస్వరూలుగా మారటానికి మోడీ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని ఆరోపణలు చేశారు. నిరుద్యోగం, పేదరికం, వలసలు, ఆకలి చావులు పెరుగుతుంటే ప్రపంచ ఐదవ ఆర్థిక వ్యవస్థగా మన దేశం మారిందని సొంత డబ్బా కొట్టుకోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రమాదపు అంచున ఉన్న మన దేశాన్ని కాపాడటానికి ప్రజలు ప్రజాస్వామ్యవాదులు లౌకిక ప్రజాస్వామిక ఫెడరల్ స్ఫూర్తితో ఐక్యంగా ఉద్యమించి పాలకులకు తగు గుణపాఠం చెప్పాలన్నారు. అందుకు ఫిబ్రవరి 28న దేశ రాజధాని ఢిల్లీలో జరిగే సదస్సు లో భవిష్యత్తు కర్తవ్యాలను నిర్ణయించుకొని ఉన్నామని ఆయన తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, జిల్లా నాయకులు ముంజంపల్లి వీరన్న,బిల్లా కంటి సూర్యంతో పాటు డివిజన్ నాయకులు ఉమగాని సత్యం, ఫైండ్ల యాకయ్య, తొర్రూరు డివిజన్ నాయకులు చింత నవీన్,సెగ్యం యాకయ్య,ఈర్ల వెంకన్న, కావట్టి రమేష్,జక్కుల ఐలయ్య తదితరులు వెళ్లిన వారిలో ఉన్నారు..

## మిరప పంట రైతుకు జాతీయ ఉత్తమ రైతు అవార్డు




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 27 (తరంగాలు)**
మహబూబాబాద్ జిల్లా మల్యాల మీగ్య తండా కు చెందిన బోడ వీరన్న భారతీయ ఉద్యాన పరిశోధన సంస్థలో జరిగిన నేస్తం అగ్రికల్చర్ ఫెలో మిర్చి పంట పై ఉత్తమ రైతు అవార్డు దక్కింది. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల సాంకేతిక సలహాలు ఎంతగానో ఉపయోగపడ్డాయని 2024 ఖరీఫ్లో షెడ్యూల్ తెగ ఉపరాణికలో భాగంగా భారత్ తీయ ఉద్యాన పరిచయత సంస్థ ద్వారా అభివృద్ధి చేసిన అర్క తేజస్సు మెరుపు రకాన్ని జేవియర్ ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్తల సహకారంతో మిర్చి పంట సాగు చేశానని ఎకరానికి 30 గంటల దిగుబడి సాధించాలని తద్వారా దేశవ్యాప్తంగా భారతీయ ఉద్యానవన పరిచయ సంస్థ ఎంపిక చేసిన 14 మంది ఉత్తమ ఉద్యాన రైతులలో నేను ఒక్కడిగా ఉండడం ఎంతో గొప్ప విషయం అన్నారు అవార్డు రావడంతో వీరన్న పలువురు మిరప రైతులకు ఆదర్శంగా నిలవనున్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఫిబ్రవరి 27(తరంగాలు) ఖమ్మం :**
జిల్లాలో ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించినట్లు,సాయంత్రం 4.00 గంటల వరకు 93.05 శాతం పోలింగ్ నమోదు అయిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.జిల్లా కలెక్టర్ ఖమ్మం రిక్కా బజార్ హైస్కూల్ లో ఉన్న టీచర్స్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి,పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...తెలంగాణ శాసన మండలిలో టీచర్స్ స్థానాల ఎన్నికల పోలింగ్ కోసం జిల్లాలో ఏర్పాటు చేసిన 24 పోలింగ్ కేంద్రాలలో టీచర్స్ తమ ఓటు హక్కును వినియోగించుకున్ ట్లు తెలిపారు.జిల్లాలో 4089 మంది టీచర్ ఓటర్స్ ఉన్నారని,ఉదయం 8.00 గంటల నుంచి ఉదయం 10.00 గంటల వరకు 20.35 శాతం,మధ్యాహ్నం 12.00 గంటల వరకు 54.34 శాతం,మధ్యాహ్నం 2.00 గంటల వరకు 79.53 శాతం,సాయంత్రం 4.00 గంటలకు 93.05 శాతం పోలింగ్ నమోదు అయిందని తెలిపారు.సాయంత్రం 4.00 గంటల వరకు టీచర్స్ ఎన్నికలలో 3805 మంది ఓటు వేయగా,అందులో 2218 మంది పురుష ఓటర్లు,1587మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు.పోలింగ్ ముగిసిన తర్వాత నల్గొండలో ఉన్న రిసెప్షన్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లను తరలించడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికల కోసం అవసరమైన బందోబస్తు,ఏర్పాట్లు పోలీసులు కట్టుదిట్టంగా చేశారని,పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని కలెక్టర్ అన్నారు.

## కేసముద్రం టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన రాష్ట్ర భాద్యులు



**కేసముద్రం,ఫిబ్రవరి 27, (తరంగాలు)**
ఖమ్మం-నల్గొండ-వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ ఖాళీ స్థానానికి జరిగిన ఎన్నికలో ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది.కేసముద్రం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రం వద్ద ఉపాధ్యాయుల తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.కేసముద్రం జూనియర్ కళాశాల లో ఎన్నికల సరళిని టి.పి.టి.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ మైస శ్రీనివాసులు,టి.ఎస్.యూ.టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి సందర్శించడం జరిగింది.ఆయన వెంట జిల్లా భాద్యులు శ్రీ చీకటి వెంకట్రామనర్సయ్య,హుస్సేన్, మండల భాద్యులు ఎన్. నర్సింహరాజు, బి.సురేషకుమార్ లు పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా బంగారు మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 27 (తరంగాలు)**
అమావాస్య సందర్బంగా, మహబూబాద్ జిల్లా, మహబూబాద్ మండలం రెడ్యాల గ్రామం లో బంగారు మైసమ్మ అమ్మవారికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతేక పూజలు జరిపించిన సందర్బంగా పూజకు హాజరై అమ్మవారి ని దర్శించుకున్న మా అసోసియేషన్ అధ్యక్షులు, లయన్ బొడ్డుపెల్లి ఉపేంద్రం, ముక్క లక్ష్మణరావు, వాస్తు పండితులు బోనగిరి గంగాధర్. మంగీలాల్, అమరేందర్ రెడ్డి, తదితరులు.

## మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

**జిల్లా పరిధిలో ప్రశాంతంగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు: జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 27 (తరంగాలు)**
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో జరుగుతున్న పోలింగ్ కేంద్రాన్ని ఎస్పీ సందర్శించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెట్రోలింగ్ వాహనాలు, మరియు ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం పర్యటిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారుల కు మరియు సిబ్బందికి ఎస్పీ భద్రత పరమైన పలు సూచనలు చేశారు.ఎస్పీ వెంట ఎస్ బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, టౌన్ ఇన్స్పెక్టర్ పెండ్యాల దేవేందర్ ఉన్నారు.

## రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర చెల్లించాలి:కొల్లూరు రాజయ్య




**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 27(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర చెల్లించాలని తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరి రాజయ్య డిమాండ్ చేశారు. యాస బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం 6వ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేసిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు పరచాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు.స్వామినాథన్ కమిటీ సూచన మేరకు అన్ని రకాల పంటలకు,ఆయా ఖర్చుకు అదనంగా 50% కలిపి మద్దతు ధర నిర్ణయించాలని అన్నారు. రెండు మూడు ఎకరాల లోపు ఉన్న రైతులకు కొందరికి మాత్రమే రైతు భరోసా డబ్బులు పడ్డాయి. మరికొందరు రైతులకు రైతు భరోసా పడలేదు.దీనిపట్ల వ్యవసాయ అధికారులకు ప్రభుత్వం సూచనలిచి వారికి కూడా రైతు భరోసా వచ్చేలా చూడాలని,షరతులు లేకుండా రైతులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 2 లక్షల రుణమాఫీ కావాలని అన్నారు. రైతులకు పంటల బీమాను కల్పించాలి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్నారు. బునాదిగాని కాలువ పనులు వెంటనే ప్రారంభించి రైతులకు సాగునీరు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి జక్క దయాకర్ రెడ్డి, మండల కార్యదర్శి మరుపాక వెంకటేష్, రైతు సంఘం నాయకులు సోలిపురం లింగారెడ్డి, కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, బత్తిని లింగయ్య, మారుపాక యాదయ్య, కసరబోయిన సత్తయ్య, మారుపాక అంజయ్య, పంజాల ఆంజనేయులు, తాళ్లపల్లి నరసయ్య, భూతరాశి యాదగిరి , అంబోజు రాములు, బొక్క దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 1 తేదిన మాదిగల అమర వీరుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**-డప్పులు కొనండి కళాకారులను గుర్తించండి.**
**-లక్ష డప్పులు, వేయి గొంతుకలు విజయవంతం చేయండి.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 27 (తరంగాలు)**
స్థానిక ఓసి క్లబ్ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మహబూబాబాద్ జిల్లా సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి గుగ్గిళ్ళ పిరయ్య మాదిగ హాజరై మాట్లాడుతూ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత కోసం అతి త్వరలో జరగబోయే లక్ష డబ్బులు వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. ప్రతి మండల కేంద్రం నుంచి అత్యధికంగా మాదిగలు, మాదిగ ఉప కులాలు ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలి. ఎస్సీలలో ఉండబడిన 59 ఉప కూలాలకు రిజర్వేషన్ ఫలాలు అందరికీ దక్కేలా మంద కృష్ణ మాదిగ ఉద్యమానికి ప్రతి ఒక్కరూ అండదండలుగా నిలబడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు



మిర్యాల శ్రీను మాదిగ ఎమ్మెస్ పి జిల్లా అదికార ప్రతినిది మిడతపల్లి యాకయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అదికార ప్రతినిది పోలెపాక ప్రవీణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి మాదిగ, ఎం ఎం ఎస్ జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక మాదిగ, వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి యాకూబ్ పాష, రాష్ట్ర నాయకులు చలగోళ వేంకన్న గౌడ్, ఎమ్మెస్ పి జిల్లా నాయకులు గంట శ్రీనివాస్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ వడ్ల కొండ ప్రసాద్ మాదిగ, దురు శ్రీపాలు మాదిగ,మంద వెంకన్న, ఐనాల వెంకన్న మాదిగ,తెలురి.శ్రీనివాస్ మాదిగ, సొమరపు లింగయ్య మాదిగ, బిర్రు యుగంధర్ మాదిగ,మల్లెపాక మధు మాదిగ, తుళ్ళ వెంకన్న మాదిగ, అంజిబాబు మాదిగపులి సతీష్ మాదిగ,కందిపాటి వెంకటేష్ మాదిగ,కందిపాటి భిక్షపతి మాదిగ, మందుల పరుశరాములు మాదిగ,గుజ్జునూరు నరేష్ మాదిగ, కొత్తపల్లి వెంకన్న మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# కవిత మీ కాకమ్మ కథలు బంద్ చేయండి

**-భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 27(తరంగాలు):**
కల్వకుంట్ల కవితకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోడీ కలిసి ఏం మాట్లాడుకున్నారో ఏమో అక్కడైతే మూడో వ్యక్తి లేడు మరి మీకైతే ఎలా తెలిసిందో.ఆ చర్చ నుండి బయటకు వచ్చాక మీపైన అబాండాలు మోపుతున్నారు అని తెలంగాణ ప్రజలకు మీ వంతుగా అంటే రోజుకు ఒకరు మీ కుటుంబంలో నుండి మాట్లాడాలి కదా!గురువారం రోజు మీ వంతుగా బయటకు వచ్చి బీఆర్ఎస్ పార్టీని కతం చేస్తామంటున్నారు టిఆర్ఎస్ పార్టీ గురించి నెగిటివ్ గా మాట్లాడుతున్నారని అంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ అంటే తెలంగాణకు కట్టుబడి ఉంటుంది అని చెప్తున్నారు. కానీ మీరు తెలంగాణకు కట్టుబడి ఉండలే పది సంవత్సరాలలో తెలంగాణను పెట్టుబడిగా పెట్టి 7 లక్షల కోట్లు రాష్ట్రంలో అప్పులు చేసి వేల కోట్లు దండుకొని విదేశాల్లో పెట్టుబడి పెట్టడమే మీరు తెలంగాణ కట్టుబడి ఉండడం అని తెలంగాణ ప్రజలకు మీ గురించి తెలిసిపోయింది. కాంగ్రెస్ బిజెపి కలిసి డ్రామాలు ఆడుతున్నాయి వాళ్ళిద్దరూ ఒకటే జట్టు అంటున్నారు కానీ ఎవరు ఎవరి జట్టు తెలంగాణ ప్రజలు ఆల్రెడీ చూశారు. 8 ఎంపీ సీట్లు గెలవడానికి ఎవరికి ఎవరు ప్రోత్సహించిరు ఇప్పుడు జరుగుతున్న



ఎమ్మెల్సీ ఎలక్షన్లో క్యాండిడేట్స్ ను నిలబెట్టకుండా ఇంటర్నల్ గా ఎవరికి సపోర్ట్ చేశారో ప్రజలు గమనిస్తున్నారు. తెలంగాణ ప్రజలను ఏం చేద్దాం అనుకుంటున్నారు అంటున్నారు కానీ తెలంగాణ ప్రజలను ఎంచేస్తా లేరు. తెలంగాణ ప్రజలను చైతన్యవంతులను చేయడానికి అని ముఖ్యమంత్రి పర్సనల్ చిట్ చాట్ లో చెప్పిన అంశాలు చీమ చిటుక్కుమన్న మాట్లాడే మీరు, మీకు అత్యంత సన్నిహితుడు గతంలో మీ అన్నగారైనటువంటి కేటీఆర్ కి అన్ని విధాలుగా ఉన్నటువంటి వ్యక్తి దుబాయిలో మరణించినప్పుడు దాని గురించి కచ్చితంగా చర్చ వస్తుంది. ఒక మనిషికి దగ్గరగా వ్యవహారాలు నడిపి దగ్గరగా పెట్టుబడులను చూసుకొని ఆ రోజుల్లో ఉన్నటువంటి ఐ లైఫ్ పబ్బు లాంటి మేజర్ కార్యక్రమాలను హైదరాబాదులో నడిపినంటువంటి వ్యక్తి మీకు అత్యంత సన్నిహితుడు అని తెలంగాణ ప్రజలందరికీ తెలుసిన వ్యక్తి గురువారం రోజు దుబాయిలో చనిపోతే దాని గురించి ఎంక్వయిరీ కావాలని ఎంక్వయిరీకి ఇస్తే బాగుంటుందని వాస్తవాలు తెలువాలని తెలంగాణ ప్రజలకు చెప్తే దానికి తెలంగాణ ప్రజల ప్రయోజనాల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడమే కాక మీరు ఢిల్లీకి వెళ్లి వ్యాపారం చేయాలనే పిచ్చి ఆలోచనతో అక్కడ కూడా ప్రభుత్వాన్ని కూల్చడం మీ వల్లనే జరిగింది. గత పది సంవత్సరాల్లో మీరు ఏం చేశారో తెలంగాణ ప్రజలు చూశారు, మళ్లీ ఈరోజు తెలంగాణ ప్రజలకు పిట్ట కథలు చెబుతూ ఉద్యమం సమయంలో చెప్పిన చిల్లర మాటలు చెబుతూ, మాకు అసలు అధికారం వద్దు దళిత ముఖ్యమంత్రి చేస్తాం దళితులకు మూడెకరాల భూమి ఇస్తాం అని చెప్పిన వర్షన్ అయిపోయింది. ఇప్పుడు అధికారం పోగానే మళ్ళీ వచ్చి తెలంగాణ ప్రయోజనం మా లక్ష్యం తెలంగాణ కోసమే మా జీవితం అంటూ మాట్లాడాల్సిన మాటలు అవసరం లేదు కవిత మీ బాగోతం తెలంగాణ ప్రజలు చూశారని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

# ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి...

**-ప్రభుత్వమే కొనుగోలు చేయాలని..**
**-మిర్చి క్వింటా 25000 ప్రకటించాలి.**
**-అఖిల పక్షం డిమాండ్..**
**-ఎమ్మెల్యే క్యాంప్ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం..**

**పాలేరు ఆర్సీ 27పిబ్రవరి (తరంగాలు).**
ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని. మిర్చికి కనీసం ధర ప్రభుత్వమే ప్రకటించాలని అఖిలపక్ష రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రెవిన్యూ, గృహ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు ఇంచార్జీ శ్రీనివాస్ రెడ్డికి అఖిలపక్ష రైతు సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో మిర్చి సాగుచేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఒకవైపు వైరస్, తెగుళ్లు, నల్లి , తదితర పంట తెగుళ్ల మూలంగా దిగుబడులు ఘనంగా తగ్గాయని, గత సీజన్ ప్రారంభంలో ధర క్వింటాకు రూ .23,000 ఉంటే, 2024 -25 సీజన్ ప్రారంభంలో రూ 13,000 కూడా లేదు. ఈ పరిస్థితుల్లో రైతులను



ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం నాఫైడ్- మార్క్ ఫైడ్ ద్వారా మిర్చి కొనుగోలు చేయాలని, రైతాంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలానే మార్చి 3న అఖిలపక్ష రైతుసంఘం ఆధ్వర్యంలో మిర్చి రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే మిర్చి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు తోటకూరి రాజశేఖర్, బిక్కసాని గంగాధర్, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షుడు బజ్జూరి వెంకట్రామిరెడ్డి,జిల్లా నాయకులు చెరుకుపల్లి వీరన్న, ఏఐకేఎస్ జిల్లా నాయకులు గుండె పంగు. మల్లేష్, పాల్గొన్నారు...

# ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తో ఎస్సీ జాక్ పులిగిల్ల బాలయ్య

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 27(తరంగాలు):** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్, టీ.పీ.సీ.సీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య ఆధ్వర్యంలో గురువారం ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు హైదరాబాదులోని క్యాంప్ ఆఫీస్ లో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఎస్సీ వర్గీకరణ పై భారతదేశ ఉన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేసినందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో వారి ఆలోచన విధానంతో తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణను జరిగినందుకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మన్ బర్రె రాజ్ కుమార్, భువనగిరి మండలం చైర్మన్ బుచ్చల మైసయ్య, పెద్ద అంబర్ పేట,



మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కౌన్సిలర్ మండల కోటేశ్వరరావు, రాజి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రిని పురస్కరించుకుని యాదగిరిగుట్ట పట్టణంలో వాలీబాల్ టోర్నమెంట్



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 27(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని టిఆర్ఎస్ జిల్లా నాయకులు కల్వకొలను సతీష్ భట్ యువభారత్ యూత్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ గణంగా నిర్వహించారు.వివిధ గ్రామాల నుంచి 6 జట్టులు రావడం జరిగింది. ఉత్కంఠ భరితంగా సాగుతున్న వాలీబాల్ పోటీలు. మహాశివరాత్రి సమయాల్లో జాగారం ఉండటం అనవాయతుగా వస్తున్న ఆచారం వాలీబాల్ పోటీలతో యువకులు ఉత్సాహంతో పాటుగా శివరాత్రి కూడా ఎంజాయ్ చేస్తారని ఆలోచనతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు యువభారత్ యూత్ సభ్యులు సతీష్ భట్.మొదటి ద్వితీయ బహుమతులు కూడా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసినట్లు మీడియా మరియు పాత్రికేయు లతో చెప్పుకొచ్చాడు స్థానిక టిఆర్ఎస్ జిల్లా నాయకులు యువ భారత్ సభ్యులు సతీష్ భట్. గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చెయ్యడం జరిగింది. సతీష్ భట్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఇంకా ఎన్నో సేవ కార్యక్రమాలు యువతకు ఉపయోగ పడే విదంగా చేస్తాను అని అయన అన్నారు. ఇట్టి కార్యక్రమంలో యువభారత్ యూత్ అధ్యక్షులు దండ్ల బాల్ నర్సింహా యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దోమలకుంట టన్నెల్ పర్యటనలో మాజీ మంత్రులతో పాల్గొన్న బూడిద బిక్షమయ్య గౌడ్



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 27(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ గురువారం రోజున మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు మరియు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డితో దోమలకుంట టన్నెల్ పర్యటనలో భాగంగా పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి కోసం హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 27(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బూత్ ఏర్పాటు చేశారు. గురువారం రోజు నిర్వహించిన ఎన్నికల సందర్భంగా బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థికి సంబంధించి ఓటర్ల జాబితా ఎన్నికల వివరాలను పరిశీలన కోరకు ఆత్మకూరు(ఎం)మండలానికి హాజరైన జిల్లా అధ్యక్షుడు ఊట్కూర్ అశోక్ గౌడ్. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్,బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు దాసరి మల్లేశం,రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు బొట్టు అబ్బయ్య,జిల్లా బిసి మోర్చా ఉపాధ్యక్షుడు బండారు సత్యనారాయణ ముదిరాజ్,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి యాదవ్, పైళ్ల ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## చిరకాల మిత్రునికి చిరు సత్కారం



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 27(తరంగాలు):** కలిసుంటే కలదు సుఖం అన్న నాణుడిని నిజం చేస్తూ స్నేహం అన్న పదానికి ఉన్న విలువను పెంచేలా గురువారం రోజు బాల్యంలో ఒకరైన చిరకాల మిత్రుడు ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003-2004 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన బండారి ప్రసాద్ ముదిరాజ్ 2011 లో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించి,తన వృత్తికి పరిపూర్ణంగా న్యాయం చేస్తూ,సామాజిక కార్యక్రమాలు చేస్తూ ప్రస్తుతం ఆలేరు పోలీస్ స్టేషన్ నందు సీనియర్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్నందుకు వారికి తోటి మిత్ర బృందం తరుపున శాలువాతో ఘనంగా సత్కరించి,నాటి పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ గుర్తుచేసుకోవడం జరిగింది. ఈ సత్కార కార్యక్రమంలో మైదం భాస్కర్,కుంతావత్ కమలాకర్, జూకంటి సంపత్,గంగాధరి పరమేష్, పడకంటి చంద్రశేఖర్, కొండ పరమేష్, అంకిరెడ్డి క్రిష్ణ,మొరిగాడి సిద్దులు,గణగాని శివ,మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 27(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లాలో జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ప్రారంభించి, కూలీలందరికీ పనులు కల్పించాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు వేతనము 800 రూపాయలు ఇవ్వాలని, పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీఆర్డీఏ పీడీ టి నాగిరెడ్డికి మెమోరాండం ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జిల్లా కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, జిల్లా నాయకులు వి. రాంబాబు పాల్గొన్నారు.

## మాజీ ఉప సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చినా మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 27 (తరంగాలు)** మహబూబాబాద్ నియోజకవర్గంలో నేల్లీకుదురు మండలం, ఆలేరు గ్రామ పంచాయితీ బీఆర్ ఎస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ షరీఫ్ తండ్రి మృతి చెందగా మృతదేహానికి పూలమాలవేసి, నివాళులర్పించి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దాడి జరిగిన కేసులో వ్యక్తి అరెస్ట్

**కేసముద్రం,ఫిబ్రవరి 27, (తరంగాలు)** దాడి జరిగిన కేసులో వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రోజున మధ్యాహ్నం సమయంలో కోమటిపల్లి గ్రామ శివారు మూలస్థంభం తండాకు చెందిన నునవత్ రాజి (43) అను వ్యక్తిని తన మరిది అగు నునావత్ రమేష్ (35) ఇంటి స్థలం విషయంలో గొడవపడి తనపై కొడవలి తో దాడి చేయడం జరిగింది.అందువల్ల రాజి యొక్క తలకు,కుడి చేతికి,వీపు మీద రక్త గాయాలు కావడంతో,తన భర్త రవీందర్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సదరు రమేష్ అను వ్యక్తిని రిమాండ్ కు తరలించడం జరిగిందనీ ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపార

## బ్రిలియంట్ స్కూల్ విద్యార్థులకు ఐఐటీ శిక్షణ

### ప్రిన్సిపాల్ ప్రతికంఠం పావని కోటేశ్వరి



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 27(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు ఐఐటీ శిక్షణ ఇప్పిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పావని కోటేశ్వరి తెలిపారు.హైదరాబాద్ కు చెందిన ఎంతో అనుభవం వున్న విద్యా వికాస్ కమిషన్ వారి ఐఐటీ స్పెషల్ ఫౌండేషన్ సారధ్యంలో స్పెషల్ స్కిల్ డెవలప్ మెంట్, మ్యాథ్స్ మైండ్ క్యాలుక్లేషన్ వర్క్ షాప్ పై ప్రత్యేక శిక్షణ చంద్రవాసు ఇస్తున్నారు.గురువారం రోజు ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గౌతమి, నాగలక్ష్మి, మెహారాజ్, విజయ,విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**రాయపర్తి,ఫిబ్రవరి 27, తరంగాలు :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన జక్కుల గణేష్ తాత జక్కుల కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.గురువారం బాధిత కుటుంబాన్ని పైనిర్ సీడ్ ఆర్గనైజర్ ఈదులకంటి మహిపాల్ రెడ్డి పరామర్శించి, 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో పరుపాటి రాజేందర్ రెడ్డి,సంది మహేందర్ రెడ్డి, బైరి రమేష్, దుండి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ విద్యాలయంలో చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి




**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 27(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సరస్వతీ విద్యాలయంలో గురువారం రోజు చంద్రశేఖర్ ఆజాద్ 94వ వర్ధంతి సందర్భంగా ఆజాద్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పంజాల నర్సయ్య గౌడ్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి అందర్నీ చల్లంగా కాపాడలన్న ఎమ్మెల్యే



**తరంగాలు కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 – జీడిమెట్ల డివిజన్ జీడిమెట్ల గ్రామంలోని శ్రీ భ్రమరాంబిక, కేతమ్మ సమేత శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం జాతర కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర కార్యక్రమంలో భాగంగా రుద్రాభిషేకం, స్వామివారి కల్యాణ మహోత్సవం, గొర్రెపోతుల రథోత్సవం, అగ్నిగుండం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... మహిమాన్విత మల్లికార్జున స్వామి చల్లని చూపు, కరుణా కటాక్షాలతో ప్రజలందరికీ చల్లంగా చూడాలన్నారు. అనంతరం స్థానికంగా గల నల్ల పోచమ్మ దేవాలయంను సందర్శించిన ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భ్రమరాంబిక, కేతమ్మ సమేత శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్దిరాములు, కాలే నగేష్, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, కాలే గణేష్, బాల మల్లేష్, ఎల్.కె.నర్సింహ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో రైతు దుర్మరణం



**వర్ధన్నపేట ప్రతినిధి ,27ఫిబ్రవరి, తరంగాలు :**
విద్యుదాఘాతంతో రైతు దుర్మరణం చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వర్దన్నపేట మండలంలోని ల్యాబర్తి గ్రామానికి చెందిన బల్గురి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ల్యాబర్తి గ్రామంలో అతనికి 2.5 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నందున,వ్యవసాయ భూమిలో వరికి ఎరువులు వేయడానికి హైదరాబాద్ నుండి మంగళవారం రోజున ల్యాబర్తి గ్రామానికి వచ్చాడు. అతని పొలానికి నీరు పెట్టడానికి,ఎరువులు వేయడానికి గురువారం ఉదయం ఆరు గంటల సమయంలో మోటారు పెట్టగా కరెంట్ షాక్ తగిలి కింద పడిపోయి మరణించి ఉండగా పక్కన వ్యవసాయ భూమి గల రైతు నీళ్లు పెట్టడానికి వచ్చి గమనించి మృతుడి కుటుంబ సభ్యులకు తెలియజేసినట్లు తెలిపారు. విషయం తెలుసుకొన్న వర్దన్నపేట ఎస్ఐ చందర్ ఘటనా స్థలానికి చేరుకొని పంచనామా చేసి పోస్టు మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పోలింగ్ కేంద్రంలో ఎన్నికల సరళిని పర్యవేక్షించిన తహసీల్దార్ విజయ్ సాగర్




**వర్ధన్నపేట ప్రతినిధి ,27ఫిబ్రవరి, తరంగాలు :**
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాన్ని వర్దన్నపేట తహసీల్దార్ విజయ్ సాగర్ సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు గురువారం జరిగిన నల్గొండ, ఖమ్మం,వరంగల్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో భాగంగా వర్దన్నపేట మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని తహసీల్దార్ విజయ్ సాగర్,వర్దన్నపేట ఎస్ఐ మెరుగు రాజు లు సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలోని బూత్ లను సందర్శించి ఎన్నికల సరళిని పర్యవేక్షించి ఎలాంటి సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య పోలింగ్ నిర్వహించి ఓటర్లకు ప్రశాంత వాతావరణం కల్పించారు.

# యోగా గురువు శ్రీనివాస్ కు కాకతీయ పురస్కారం

**వర్ధన్నపేట ప్రతినిధి ,27ఫిబ్రవరి, తరంగాలు**
యోగా గురువు శ్రీనివాస్ కు కాకతీయ పురస్కారం దక్కింది. గత 25 సంవత్సరాలుగా యోగాలో పోశాల శ్రీనివాస్ చేస్తున్న విశేష సేవలను గుర్తించిన ఇండస్ ఫౌండేషన్ వారు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా హనుమకొండలో జరిగిన కార్యక్రమంలో కాకతీయ పురస్కారాన్ని ముఖ్య అతిధి మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా అందజేసినట్లు పురస్కార గ్రహీత యోగా గురువు పోశాల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా యోగా గురువు శ్రీనివాస్ మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని భావించి, మానసిక,శారీరక ప్రశాంతతకు యోగా దోహదపడుతుందని భావించి గత 25 సంవత్సరాలుగా భారతీయ సనాతన ధర్మంలోని యోగ విద్యను 150 గ్రామాలలో సుమారు రెండు లక్షల మందికి యోగాలో ఉచిత శిక్షణను అందించినందుకుగాను ఈ పురస్కారం లభించిందని తెలియజేస్తూ,యోగా శిక్షణతో పాటు అనేక దేశభక్తి,ఆధ్యాత్మిక,చీ సామాజిక,సాంఘిక కార్యక్రమాల్లో చేసిన విశేష సేవలను గుర్తించి ఇండస్ ఫౌండేషన్ అధినేత ఏనుగుల రాకేష్ రెడ్డి ఈ



పురస్కారానికి ఎంపిక చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇండస్ ఫౌండేషన్ అధినేత ఏనుగుల రాకేష్ రెడ్డి,సిఎస్ రంగరాజన్ చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు, స్వామి ప్రణవానంద దాస్,జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు,ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్,పద్మశ్రీ అవార్డు గ్రహీత సమ్మయ్య, మాజీ ఎమ్మెల్యేలు ఎర్రబెల్లి దయాకర్ రావు, తాటికొండ రాజయ్య,వొడితల.సతీష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారం ఉన్నప్పుడు కవితకు కురవి వీరభద్ర స్వామి గుర్తు రాలేదా

**–చిన్నగూడూరు కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు జంపాల శోభ.**

**మహబుబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 27 (తరంగాలు)**
నాడు బిఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అంతకుముందు ఏ నాడు కొరవి వీరభద్రు స్వామిని కవిత దర్శించుకోలేదని, చిన్నగుడురు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు జంపాల శోభ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయం చేయడం కోసమే కవిత వచ్చి కురవి వీరభద్ర స్వామి ని దర్శనం చేసుకుందని గతంలో బిఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మహిళల్ని, ప్రజల్ని ,రైతుల్ని నిరుద్యోగులను పట్టించుకోని కవిత ఇప్పుడు చిలక పలుకులు పలుకుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం వచ్చాక మహిళల కోసం రైతుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక మహిళలకి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ



500 రూపాయలకే సిలిండర్ ఇస్తూ మహిళలను కోటీశ్వరులు చేయాలని దృఢ సంకల్పంతో మొదటి దశలో 1000 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు ఏర్పాట్లు చేశారన్నారు. ఆడబిడ్డల భద్రత కోసం టి– సేఫ్ యాప్ తయారు చేశారని గుర్తు చేశారు. మహిళా సంఘాల ద్వారా మహిళల కోసం మొదటి దశలో 150 ఎలక్ట్రికల్ బస్సులు కొనుగోలు చేశారన్నారు. మహిళా సంఘాల బలోపేతానికి ఇందిరా మహిళా శక్తి ద్వారా సంచార చేపల విక్రయాల కేంద్రాలను ఏర్పాటు చేశారు. రైతుల కోసం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి ఎకరాకి 12,000 రైతు భరోసా ఇచ్చి సన్నాలకి క్వింటాలు 5 రూపాయలు బోనస్ ఇచ్చి భూమిలేని పేద రైతులకు రైతు ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12 వేల రూపాయలు ప్రజా ప్రభుత్వం ఇస్తుంది. కనీవిని ఎరగని రీతిలో 66.70 లక్షల ఎకరాల్లో వరి సాగు చేసి దేశంలోనే ప్రథమ స్థానంలో తెలంగాణ నిలిచిందన్నారు. కృష్ణా జలాల్లో 811 టిఎంసిలకి 299 టీఎంసీలకు సంతకం పెట్టింది. కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. కెసిఆర్ పరిపాలన నియంత పరిపాలన అని రేవంత్ రెడ్డి పరిపాలన ప్రజా పరిపాలనని జంపాల శోభ మాట్లాడడం జరిగింది.

# శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహా అన్నప్రసాద వితరణ







**-ప్రారంభించిన ఎస్ఐ లు చందర్,రాజు**

**వర్ధన్నపేట ప్రతినిధి ,27ఫిబ్రవరి, తరంగాలు**
శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహా అన్నప్రసాద వితరణ నిర్వహించారు. వర్దన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా గురువారం రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాలు, మహా అన్న పూజలో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించిన అనంతరం ఆలయంలో



గుమ్మడవెల్లి ఉపేంద్ర శాస్త్రి, గుమ్మడవెల్లి సాత్విక్ శర్మ,వేణు శర్మ,జనార్ధన్ శర్మ, కుటుంబసభ్యులు వేద పండితుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని వర్ధన్నపేట ఎస్.ఐలు చందర్,రాజు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంద, కడారిగూడెం,రామోజీ కుమ్మరిగూడెం గ్రామాల నుండి దాదాపు 2000 వేల మంది భక్తులు అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రామారావు,గ్రామ పెద్దలు ఆలయ కమిటి సభ్యులు ఊట్ల పెద్దిరెడ్డి, కృష్ణమూర్తి, సమ్మయ్య, వేణుగోపాల్,సలేందర్ రెడ్డి,పెంచాల కుమారస్వామి, ప్రేమ్ ప్రసాద్,రాజేష్, సురేష్, గుంటి కుమారస్వామి, జోగుల ఎల్లస్వామి, నాగరాజు,మంద శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# రావణ వాహనసేవలో ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి







**ఐనవోలు,27ఫిబ్రవరి, తరంగాలు :** ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా నాల్గవరోజు ఉదయం రావణ వాహనసేవలో దేవాలయ మాడ వీధులలో భక్తులకు దర్శనమిచ్చారు. నిత్యాహ్నికము, బలిహరణ చేశారు. సాయంత్రం రథోత్సవం పురవీధిసేవ, రధాంగహెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధానార్చకులు పాతర్లపాటి రవీందర్,ముఖ్య అర్చకులు,పాతర్లపాటి శ్రీనివాస్ అయినవోలు మధుకర్ శర్మ,అర్చకులు నందనం భానుప్రసాద్ శర్మ,నందనం మధు శర్మ,పాతర్లపాటి నరేష్ శర్మ, ఉప్పుల శ్రీనివాస్, దేవేందర్,అర్చక సిబ్బంది పాల్గొన్నట్లు కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్లు





## -జిల్లా కలెక్టర్,ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి

**తరంగాలు ఆర్సి /నల్గొండ.ఫిబ్రవరి 27, తరంగాలు** వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ మరియు వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు .గురువారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైన తర్వాత జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల, సెయింట్ అల్ఫాన్సస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.అంతేకాక పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు,పోలింగ్ నమోదు,తదితర విషయాలను పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పరిధిలోకి వచ్చే 12 జిల్లాల పోలింగ్ సరళిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని, ఎలాంటి ఫిర్యాదులు అందలేదని తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో వెబ్ క్యాస్టింగ్ ద్వారా నియోజకవర్గ పరిధిలోకి వచ్చే అన్ని జిల్లాల పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళిని సాంకేతికంగా పర్యవేక్షించడం జరిగిందని, సాంకేతికత వల్ల ఇది చాలా సులభం అయిందని తెలిపారు. తనతో పాటు, అదనపు కలెక్టర్ ,ఏ ఆర్ ఓ, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అన్ని జిల్లాల కలెక్టర్లు, వారి ఏ ఆర్ ఓ లు ఇతర బృందాలు పూర్తిగా సహకారం అందించి సమన్వయంతో పని చేయడం జరిగిందని తెలిపారు. 12 జిల్లాల పరిధిలో ఎం ఎల్ సి ఎన్నికలు జరగడం తమకు సవాల్ గా ఉన్నప్పటికీ అందరి సహకారంతో ఎన్నికలు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల. లెక్కింపు కు సంబంధించి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జాల బావివద్ద ఉన్న గోదాములో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ,స్ట్రాంగ్ రూమ్ వద్ద ఎస్కార్ట్ ఏర్పాటు ,బందోబస్తును ఏర్పాటు చేశామని ,మార్చి 3 న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ జరగనుందని ఆమె తెలిపారు.వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో భాగంగా నియోజక వర్గ వ్యాప్తంగా ఉదయం 10 గంటలకు 16.78శాతం ఓట్లు నమోదు కాగా ,మధ్యాహ్నం 12 గంటలకు 48.68శాతం ,2 గంటలకు 76.33శాతం పోలింగ్ ముగిసే 4 గంటల సమయానికి 93.55శాతం ఓట్లు నమోదయ్యాయి. కాగా నల్గొండ జిల్లా వరకు మాత్రమే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ను పరిశీలించినట్లయితే ఉదయం 10 గంటలకు 20.31శాతం ,మధ్యాహ్నం 12 గంటలకు 55.48శాతం ,మధ్యాహ్నం 2:00కు 80.61 శాతం, సాయంత్రం 4 గంటలకు 94.6శాతం ఓట్లు పోలయ్యాయి.అదనపు కలెక్టర్, వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఏ ఆర్ ఓ జె. శ్రీనివాస్ పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

# పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్





**వరంగల్ ప్రతినిధి, 27ఫిబ్రవరి, తరంగాలు :** వరంగల్ పట్టణంలోని ఇస్లామీయ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని వరంగల్ సెంట్రల్ డిసిపి షేక్ సలిమా తో కలిసి వరంగల్ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా పోలింగ్ సరళిపై ప్రిసైడింగ్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల గుర్తింపు కార్డు పరిశీలించి లోపలికి అనుమతించాలని అన్నారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట వరంగల్ సెంట్రల్ డిసిపి షేక్ సలిమా తదితరులు ఉన్నారు.

# దరువు అంజన్న మాతృ మూర్తికి నివాళులు,

## అంతక్రియలో పాల్గొన్న పలువురు ప్రముఖులు, కళాకారులు,జర్నలిస్టు,






**కుత్బుల్లాపూర్ 27ఫిబ్రవరి, తరంగాలు** కవి,గాయకులు, ఉస్మానియా విద్యార్థి నాయకుడు దరువు అంజన్న మాతృ మూర్తి కమ్మరి లలిత అమ్మ గత 2 నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ గాజుల రామారం డివిజన్ ద్వారాకనగర్ లో వారి నివాసంలో బుదవారం మృతి చెందారు.అంతక్రియల్లో పలువురు ప్రముఖులు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ,తెలంగాణ క్రాంతి దళ్ అధ్యక్షుడు పృథ్వీరాజ్, జర్నలిస్ట్ నాయకులు ఇస్మాయిల్,దరువు ఎల్లయ్య,వరంగల్ రవి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎన్.వై.గిరి,కాళోజి టీవీ చైర్మెన్ శ్రీనివాస్,ఆర్ టీవీ ఇంచార్జి ముషం శ్రీనివాస్,శివుపల్లి రాజేశం,మోహన్ బైరాగి,తదితర కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,కవులు, కళాకారులు, జర్నలిస్ట్ లు పలువురు మేధావులు అంతక్రియల్లో పాల్గొని పూల మాలలతో ఘన నివాళులు అర్పించారు.అనంతరం దరువు అంజన్న కు మనో ధైర్యాన్ని ఇచ్చి చితికి నిప్పంటించేవరకు ఉండి అంత క్రియలు పూర్తి అయ్యేవరకు అక్కడే ఉన్నారు.ఈ అంత క్రియలు గాజులరామరం డివిజన్ ఎచ్.ఏ.ఎల్ కాలనీ హిందూ శ్మశాన వాటికలో జరిగాయి.

## శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి 54వ బ్రహ్మోత్సవాల జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ 27ఫిబ్రవరి, తరంగాలు :** పరిధిలోని జీడిమెట్ల గ్రామంలో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి 54వ బ్రహ్మోత్సవాల జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనల మధ్య తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక దేవాదాయ శాఖ అభివృద్ధి గణనీయంగా పెరిగింది అన్నారు. శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు నియోజవర్గ ప్రజలపై ఉండాలని కోరారు. నియోజకవర్గంలో ఆయా దేవస్థానాలలో బోనాలు,జాతర మహోత్సవ కార్యక్రమాలు చూస్తే చాలా సంతోషమేసిందన్నారు. శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్,బండి శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు జి.జీతయ్య, ప్రధాన కార్యదర్శి జి.బాలప్ప,ఆలయ కమిటీ సభ్యులు ఆంజనేయులు,బాల మల్లేష్,వెంకటేష్, ఎల్లప్ప,శ్రావణ్ కుమార్,పులి సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ 27ఫిబ్రవరి, తరంగాలు** మహాశివరాత్రి సందర్భంగా గురువారం నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయం మరియు శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో వెలసినటువంటి శివలింగానికి ఆలయ కమిటీ వాసుల ఆహ్వాన మేరకు ప్రత్యేక పూజలు నిర్వాహించి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరి అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రీతని శ్రీను, ఎన్ ఎంసీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ జీవన్ రెడ్డి, అంజాద్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న.. కీలారి.



**ఎటపాక: 27ఫిబ్రవరి, తరంగాలు :** మండల పరిధిలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్లు ప్రశాంతంగా ముగిశాయి. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న తెలుగుదేశం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కిలారి వెంకటేశ్వర రావు.

## బాలుడి ప్రాణం తీసిన నాటువైద్యం

**నారాయణఖేడ్,27ఫిబ్రవరి, తరంగాలు :** పాముకాటుకు గురైన బాలుడిని ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించకుండా గ్రామంలోనే నాటువైద్యం చేయడంతో పరిస్థితి విషమించి బాలుడు మృతిచెందిన సంఘటన నారాయణఖేడ్ మండలంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..మండల పరిధిలోని కొత్తపల్లి(కాంజిపూర్) గ్రామానికి చెందిన కుర్మ విట్టల్ కొడుకు కుర్మ హన్మంతు (16) నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యను అభ్యసిస్తున్నాడు.గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కళాశాలకు సెలవు ఉండడం వల్ల బాలుడు గ్రామంలోని తమ వ్యవసాయ క్షేత్రానికి వెళ్తున్న క్రమంలో చూసుకోకుండా నాగుపాముపై అడుగు వేయడంతో పాము కాలుపై కాటువేసింది అన్నారు.వెంటనే గ్రామంలోకి తీసుకొచ్చి సుమారు 2 గంటల పాటు నాటువైద్యం చేసిన ఫలితం లేకపోవడమే కాకుండా విషం ఒళ్ళంతా పాకింది.చివరి నిమిషంలో ఖేడ్ లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు పరీక్షించి కాస్త ముందుగావస్తే బాలుడు బ్రతికే అవకాశం ఉండేదాని,ప్రస్తుతం పరిస్థితి చేజారిపోయిందని చెప్పి చికిత్స ప్రారంభించిన కాస్సేప్పటికే బాలుడు మృతిచెం దాడు అన్నారు.పాము కాటువేసిన వెంటనే ఆసుపత్రికి తీసుకెస్తే తమ కుమారుడు బ్రతికేవాడని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుపర్యంతం అయ్యారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే



**నారాయణఖేడ్,27ఫిబ్రవరి, తరంగాలు :** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా నారాయణఖేడ్ లో గురువారం జరిగిన ఎన్నికలలో గురువారం ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. గ్రాడ్యుయేట్లు, ఉపాధ్యాయులు ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఓటు హక్కును వినియోగించుకున్నవారిలో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి,పట్లోళ్ల సుధాకర్ రెడ్డి,అనుపమ రెడ్డి,సంధ్యారెడ్డి,డాక్టర్ అనురాగ్ రెడ్డి,అన్వేష్ రెడ్డి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి 11 కే వీ 33 కేవీ పరిధిలో నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు


**మేడిపల్లి ,27ఫిబ్రవరి,తరంగాలు :** 11 కే వి 33 కె.వి మేడిపల్లి పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సమ్మర్ యాక్షన్ పనులు నేపథ్యంలో పలు కాలనీలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏ ఈ హరినాత్ సగ్గు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పి ఎన్ టీ కాలనీ, కమలానగర్, భరత్ పూరి కాలనీ, వరంగల్ హైవే కాలనీలాలో మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు .

## దరువు అంజన్న ను పరామర్శించి సంతాపం తెలియజేసిన టియుడబ్ల్యు జె ( ఐజెయు ) అధ్యక్షుడు విరాహాత్ అలి




**కుత్బుల్లాపూర్ 27ఫిబ్రవరి, తరంగాలు :** ప్రజా గాయకుడు,తెలంగాణ ఉద్యమ కారుడు, ఓ యు జె ఏ సీ ఛైర్మన్ దరువు అంజన్న మాతృ మూర్తి కమ్మరి లలితమ్మ పరమ పదించడంతో , టి యు డబ్లూ జె (ఐజెయు) అధ్యక్షుడు విరాహత్ అలి దరువు అంజన్న ను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేయడం జరిగింది,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంజన్న తో ఆయన కుటుంబంతో తనకున్న సాన్నిహిత్యాన్ని ,1990 దశకంలో సమాజం కోసం,తెలంగాణ ఉద్యమం కోసం తాము కలిసి చేసిన కార్యక్రమాల గురించి గుర్తు చేసుకున్నారు, లలితమ్మ మృతి పట్ల అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని సూచించిన వీరాహత్ అలి,ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జె (ఐజెయు) మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు,దయాకర్ రెడ్డి,మహేందర్,శ్రీనివాస్,అంజన్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు









**-పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ ప్రతినిధి ,27 ఫిబ్రవరి, తరంగాలు** వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం నిర్వహించగా వరంగల్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి.ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయ ఓటర్లు గురువారం ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల ముందు ఓటు హక్కు వినియోగించుకోవడానికి బారులు తీరారు.జిల్లాలో మొత్తం 2352 మంది ఓటర్లు ఉండగా 94.13 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం ఎన్నికలను పురస్కరించుకొని జిల్లా యంత్రాంగం బుధవారం మధ్యాహ్నం వరకే పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ పత్రాలతో పాటు ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న సిబ్బందిని ప్రత్యేక బస్సుల ద్వారా జిల్లాలోని 13 మండలాలలోని పోలింగ్ కేంద్రాలకు తరలించారు. గురువారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఎన్నిక సాయంకాలం నాలుగు గంటలు సమయంలో ముగిసింది.ఎన్నికలు జరుగుతున్న పరిస్థితులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన లైవ్ వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లాలోని 13 పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఓటింగ్ సరళిని వీక్షించడం తో పాటు సెంట్రల్ డిసిపి షేక్ సలిమాతో కలసి వరంగల్ పట్టణంలోని ఇస్లానియా కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది.ఈ సందర్భంగా కలెక్టర్ పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్స్ లను నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించాలని అధికారులను ఆదేశించగా, జిల్లాలోని 13 మండలాల నుండి ప్రత్యేక వాహనాల ద్వారా బ్యాలెట్ పత్రాలను భారీ బందోబస్తు మధ్య నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించారు.జిల్లాలోని 13 మండలాలో 2352 ఓట్లకు గాను 2214 ఓట్లు94.13 శాతంతో నమోదయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన ఓటర్లు అత్యధిక సంఖ్యలో ఓటును వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు.

## కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా విద్యార్థులకు స్కాలర్ షిప్ లు అందజేత

**మహేశ్వరం నియోజకవర్గం 27ఫిబ్రవరి, తరంగాలు :** చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 2 బీజేపి అధ్యక్షులు తులసి ముకేష్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జిల్లెలగుడ కమల నెహ్రూ నగర్ కాలనీ లోఉన్న అంగన్వాడీ విద్యార్థులకు పలక మరియు పుస్తకాల సెట్ లు విద్యార్థులకు అందించడం జరిగింది. అనంతరం జస్టిస్ కొండా మాధవ రెడ్డి ఫౌండేషన్ సహకారంతొ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా



విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 2 లోని జిల్లెలగూడ ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరం 10వ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు స్కాలర్షిప్ అందించారు, ఈ కార్యక్రమానికి మీర్పేట్ కార్పొరేషన్ 1 బీజేపీ అధ్యక్షులు పసునూరి భిక్షపతి చారి, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ సోమేశ్వర్, బిజెపి నాయకులు అమర్నాథ్ రెడ్డి, గాజుల మధు, గోపీనాథ్, కాశీరాం, జగన్ ముదిరాజ్, వేణుగోపాల్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్, గన్నోజు చంద్రశేఖర్ చారి, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన టౌన్షిప్ శివాలయం.

**-మొక్కులు చెల్లించుకున్న అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి**

**జ్యోతి నగర్ 27ఫిబ్రవరి, తరంగాలు :** మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎన్ టి పి సి పి టి ఎస్,వైకుంఠపురం హరి హర దేవాలయం శివనామ స్మరణతో మార్మోగింది, భక్తులతో హరి హర దేవాలయం ప్రాంగణం అంత బుధవారం రాత్రి అంత కిటకిటలాడింది. శివాలయం ప్రధాన అర్చనకులు బ్రహ్మశ్రీ రాంపల్లి వామనశర్మ గారు బుధవారం ప్రదోషా కాలామందు శివ పార్వతులకు కళ్యాణం జరిపించారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి కుటుంబ సమేతంగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. వేలాది మంది పుర ప్రముఖులు,భక్తులు మొక్కులు



చెల్లించుకున్నారు. శివుడికి ఎంతో ప్రీతిపాత్రమైన బిల్వపత్రాలతో దేవ దేవుడికి అభిషేకం చేసారు. శివయ్యను ప్రసన్నం చేసుకోని ఆశీర్వాదం పొందడం కోసం భక్తులు ఉపవాసం పాటించి జాగరణ చేసారు. శివలింగంపై నీరు, బిల్వ పత్రాలు స్వచ్ఛమైన హృదయంతో సమర్పించే భక్తుల కోరికలన్నింటిని శివుడు నెరవేరుస్తాడని బ్రహ్మ శ్రీ రాంపల్లి వామన శర్మ అన్నారు. ఇక్కడ పూజారులు కార్తిక్ మారుపాక శ్రీకాంత్, శర్మ హరి హర దేవాలయ కమిటి సభ్యులు,



భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి తెలిపారు.